



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 206 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం 2 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 206 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM WED 2 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur










# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 11 సంచిక : 206 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం 2 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 206 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM WED 2 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## ఇప్పుడు నేనిచ్చే పింఛన్లు జగన్ నొక్కిన

# అన్ని బటన్లకు సమానం

- బాపట్ల జిల్లాలో చంద్రబాబు పర్యటన
- పర్చూరు నియోజకవర్గం కొత్త గొల్లపాలెం గ్రామంలో పింఛన్ల పంపిణీ
- ఇంటింటికీ తిరిగి పింఛన్లు ఇచ్చిన సీఎం



**పెన్ పవర్ డెస్క్:**బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం కొత్త గొల్లపాలెంలో సీఎం చంద్రబాబు పేదల సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి పింఛన్లు పంపిణీ చేసిన చంద్రబాబు అనంతరం ప్రజా సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగిస్తూ... ఇప్పుడు తాను ఇస్తున్న ఫించన్లు ఒకప్పుడు నొక్కిన అన్ని బటన్లకు సమానం అని అన్నారు. పింఛన్ల రూపంలో నెలకు రూ.2,722 కోట్లు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఏడాదికి రూ.33,100 కోట్లు ఖర్చవుతోందని తెలిపారు. గతంలో ఒక నెల పింఛను తీసుకోకపోతే ఆ డబ్బు వచ్చే పరిస్థితి లేదని, కానీ నేను ఒక నెల పింఛను తీసుకోకపోతే రెండవ లేదా మూడో నెల తీసుకునే అవకాశం ఇచ్చానని వివరించారు. రెండు నెలలు పింఛన్లు తీసుకోనివారు 93,300 మంది ఉన్నారని వెల్లడించారు. డబ్బు మిగుల్చుకోవాలనుకుంటే నెలకు రూ.76 కోట్లు మిగులుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. పేదలకు అండగా ఉండాలని నెలకు అదనంగా రూ.76 కోట్లు ఇస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని కోటిన్నర లక్షల కుటుంబాలకు గాను 64 లక్షల పింఛన్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో సగటున రెండున్నర కుటుంబాలకు పింఛను ఇచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదని అన్నారు. కొందరికి సంపాదించే దాని కంటే ఎక్కువ ఆదాయం వస్తోందని తెలిపారు. పింఛన్ల పంపిణీ సజావుగా సాగుతోందా? లేదా? అనేది తెలుసుకుంటున్నానని అన్నారు. పింఛన్లు తీసుకోవడం ప్రజల హక్కు... గౌరవంగా పింఛన్లు ఇవ్వాలని సిబ్బందికి చెబుతున్నామని స్పష్టం చేశారు. ప్రతి నెల 1వ తారీఖునే 98 శాతం పింఛన్లు పంపిణీ చేస్తున్నారని చంద్రబాబు వెల్లడించారు.

"పేదరికం లేని సమాజాన్ని చూడాలన్నదే నా జీవితాశయం. అందుకే మార్గదర్శి బంగారు కుటుంబం పేరుతో కొత్త విధానం తీసుకువస్తున్నాం. పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ పని కల్పిస్తాం. ఇంటింటికీ సౌర విద్యుత్ వెలుగులు అందాలి. తాగునీరు, డ్రెయినేజి, వంట గ్యాస్, ఇంటర్నెట్ సహా అన్ని మౌలిక వసతులు కల్పిస్తాం. ప్రతి గ్రామం మోడల్ గ్రామం రూపుదిద్దుకోవాలి. ప్రజలే ముందు... ఆ తర్వాతే మిగతా పనులు. ముందుండి నడిపించాలనే ఉద్దేశంతో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నాను. రాష్ట్ర పునర్ నిర్మాణం చేపట్టే బాధ్యత తీసుకుంటానని గతంలోనే చెప్పాను. గతంలో ఇచ్చిన మాట ప్రకారమే ముందుకెళుతున్నాం" అని వివరించారు.

## ఏటీఎం కార్డు సైజులో రేషన్ కార్డులు...

### ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం




- కొత్త రకం రేషన్ కార్డులు ఇవ్వనున్న ఏపీ ప్రభుత్వం
- ఈ-కేవైసీ పూర్తయ్యాక కొత్త రేషన్ కార్డులు ఇస్తామన్న మంత్రి నాదెండ్ల
- దీపం-2 రెండో విడత సిలిండర్ బుకింగ్

**పెన్ పవర్ డెస్క్:**రేషన్ కార్డులపై ఏపీలోని కూటమి ప్రభుత్వం వినూత్న నిర్ణయం తీసుకుంది. ఇకపై రేషన్ కార్డులు ఏటీఎం కార్డు సైజులోనే వస్తాయని రాష్ట్ర ఆహారం, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. మే నెల నుంచి ఈ కొత్త రకం రేషన్ కార్డులు జారీ చేస్తామని చెప్పారు. ఈ-కేవైసీ పూర్తయ్యాక కొత్త రేషన్ కార్డులు జారీ ఉంటుందని తెలిపారు. ఇందులో

వివరాలు 7లో..

## పేదరికం నిర్మూలన దిశగా మంత్రి లోకేశ్ అడుగులు...

### నెరవేరుతున్న మంగళగిరి పేదల దశాబ్దాల కల




- ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీ అమలు చేస్తున్న నారా లోకేశ్
- మంగళగిరిలో మొదటి దశలో 3 వేల ఇళ్ల పట్టాల పంపిణీకి రంగం సిద్ధం
- మన ఇల్లు-మన లోకేశ్ పేరుతో పట్టాల పంపిణీ
- ఏప్రిల్ 3 నుంచి పట్టాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం

వివరాలు 7లో..

## మహాత్మా గాంధీ మునిమనవడికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

- రూ.1200 కోట్లతో సబర్మతి ఆశ్రమం అభివృద్ధి
- సబర్మతి ఆశ్రమం ఆధునీకీకరణను సవాల్ చేసిన తుషార్ గాంధీ
- గుజరాత్ హైకోర్టు నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీంకోర్టు
- భావోద్వేగాలతో కాకుండా వాస్తవ దృష్టితో చూడాలని తుషార్ గాంధీకి సూచన




**పెన్ పవర్ డెస్క్:**సబర్మతి ఆశ్రమాన్ని ఆధునికీకరించాలనే గుజరాత్ ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ మహాత్మా గాంధీ మునిమనవడు తుషార్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ ప్రాజెక్టుతో

వివరాలు 7లో..

### హెచ్‌సీఏ, సన్‌రైజర్స్ వివాదం...

## సీఎం ఆదేశాలతో విచారణ షురూ



- ఉచిత పాస్‌ల కోసం హెచ్‌సీఏ తీవ్ర ఒత్తిడికి గురి చేస్తోందన్న సన్‌రైజర్స్
- అధ్యక్షుడు జగన్మోహనరావు పలుమార్లు బెదిరించారంటూ ఆరోపణ
- ఎస్ఆర్‌హెచ్ ఆరోపణల నేపథ్యంలో సీఎం రేవంత్ విచారణకు ఆదేశం
- ఉప్పల్ స్టేడియంలో విచారణకు వెళ్లిన విజిలెన్స్ అధికారులు

వివరాలు 7లో..

### ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ కు

## సుప్రీంకోర్టు నోటీసులు

- ఫైర్ డిపార్ట్ మెంట్ డీజీగా ఉన్నప్పుడు సంజయ్ అవినీతికి పాల్పడ్డారంటూ కేసు
- విజిలెన్స్ నివేదిక ఆధారంగా సంజయ్ ను సస్పెండ్ చేసిన ప్రభుత్వం
- సంజయ్ కు ముందస్తు బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు
- సుప్రీంకోర్టులో సవాల్ చేసిన ఏపీ ప్రభుత్వం




వివరాలు 7లో..

### నిడదవోలులో జనసేన వర్సెస్ వైసీపీ...

## తీవ్ర ఉత్కంఠ!

- నిడదవోలు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ సహా జనసేనలో చేరిన పలువురు కౌన్సిలర్లు
- ఎక్స్ అఫీషియో సభ్యులుగా పురందేశ్వరి, కందుల దుర్గేశ్, సోము వీర్రాజు
- చైర్మన్ పదవి కోసం జనసేన, వైసీపీ మధ్య తీవ్ర పోటీ




వివరాలు 7లో..

### గుజరాత్ లో విషాదం... బాణసంచా కర్మాగారంలో

## భారీ పేలుడు... 18 మంది మృతి

- బనస్కాంత జిల్లా దీసాలో ఘటన
- మృతుల్లో మహిళలు, పిల్లలు
- పేలుడు ధాటికి పూర్తిగా ధ్వంసమైన కర్మాగారం



**పెన్ పవర్ డెస్క్:**గుజరాత్‌లోని బనస్కాంత జిల్లాలోని దీసాలో ఒక బాణసంచా కర్మాగారంలో నేడు భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 18 మంది మృతి చెందగా, పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుల్లో మహిళలు, పిల్లలు కూడా ఉన్నారు. పేలుడు ధాటికి కర్మాగారం

వివరాలు 7లో..

## చంద్రబాబు, నితీశ్ కుమార్‌కు రాజాసింగ్ విజ్ఞప్తి

- వక్ఫ్ బోర్డు బిల్లుకు మద్దతు తెలపాలని రాజాసింగ్ విజ్ఞప్తి
- వక్ఫ్ బోర్డు బిల్లు ప్రవేశపెట్టడానికి దమ్ము ఉండాలన్న రాజాసింగ్
- ప్రధాని మోదీ ఒక మంచి నిర్ణయం తీసుకున్నారన్న రాజాసింగ్



**పెన్ పవర్ డెస్క్:**వక్ఫ్ బోర్డు బిల్లుకు మద్దతు తెలపాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌లకు బీజేపీ నేత, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ విజ్ఞప్తి చేశారు. వక్ఫ్ బోర్డు బిల్లు ప్రవేశపెట్టడానికి దమ్ము ఉండాలని ఆయన అన్నారు. దేవాలయాలు, రైతులు, పేద ప్రజల భూములను వక్ఫ్ బోర్డు నోటీసు పంపించి కబ్జా చేసిందని ఆరోపించారు.

వివరాలు 7లో..

## ఆర్ఆర్ఆర్ కస్టోడియల్ టార్చర్ కేసు... సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

- విచారణకు హాజరు కావాలంటూ డాక్టర్ పద్మావతికి సుప్రీంకోర్టు ఆదేశం
- హాజరు కాకపోతే మధ్యంతర రక్షణ తొలగిస్తామని హెచ్చరిక
- తదుపరి విచారణ ఈ నెల 15కి వాయిదా



**పెన్ పవర్ డెస్క్:**డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు కస్టోడి యల్ టార్చర్ కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదే శాలు జారీ చేసింది. తప్పుడు మెడికల్ రిపోర్ట్ ఇచ్చినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న డాక్టర్ పద్మావతి సీఐడీ విచారణకు హాజరుకా వాల్సిందేనని సుప్రీంకోర్టు ఆదేశించింది. 7, 8 తేదీల్లో ఉదయం 10 గంటలకు విచారణా ధికారి ముందు విచారణకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది. విచారణకు సహకరించకపోతే మధ్యంతర

వివరాలు 7లో..

## వల్లభనేని వంశీకి మరోసారి రిమాండ్ పొడిగింపు

- ఆత్కూరు పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసులో ఈ నెల 15 వరకు రిమాండ్
- ఉత్తర్వులు వెలువరించిన గన్నవరం కోర్టు
- ఇప్పటికే మరో రెండు కేసుల్లో నిందితుడిగా ఉన్న వంశీ



**పెన్ పవర్ డెస్క్:**గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి కోర్టు మరోసారి రిమాండ్ పొడిగించింది. ఆత్కూరు పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసులో ఏప్రిల్ 15 వరకు రిమాండ్ పొడిగిస్తూ గన్నవరం కోర్టు నేడు ఉత్తర్వులు జారీ చేసింది.

వివరాలు 7లో..

### అవసరం లేకపోయినా స్కానింగ్ లు, ఎక్స్ రేలు...

## డాక్టర్ల తీరుపై ఏపీ వైద్య మంత్రి సత్యకుమార్ అసంతృప్తి

- సాధారణ ప్రసవాలు చేయకుండా సిజేరియన్ లు చేస్తున్నారన్న సత్యకుమార్
- రోగులను మానవతా దృష్టితో చూడాలని హితవు
- రోగులను చిరునవ్వుతో పలకరించాలన్న వైద్య మంత్రి



**పెన్ పవర్ డెస్క్:**చిన్న జబ్బు వచ్చి ఆసుపత్రికి వెళ్లినా డాక్టర్లు రకరకాల టెస్టులు రాస్తూ టెన్షన్ పెట్టేస్తుంటారు. ఇదే అంశంపై ఏపీ వైద్య మంత్రి సత్యకుమార్

వివరాలు 7లో..

## పోలీసు విచారణకు కాకాణి డుమ్మా...



- క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ కేసు
- ఇప్పటికే రెండు సార్లు నోటీసులు పంపిన పోలీసులు
- గురువారం నుంచి అందుబాటులో ఉంటానన్న కాకాణి


**పెన్ పవర్ డెస్క్:**క్వార్ట్జ్ అక్రమ మైనింగ్, రవాణా కేసులో వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఈరోజు కూడా పోలీసు విచారణకు డుమ్మా కొట్టారు. విచారణకు హాజరు కావాలంటూ కాకాణికి ఇప్పటి వరకు

వివరాలు 7లో..

## యూపీలోని కొన్ని పాఠశాలల్లో తెలుగు, తమిళం బోధిస్తున్నాం

- పలు పాఠశాలల్లో ప్రాంతీయ భాషలను బోధిస్తున్నట్లు చెప్పిన యోగి
- ఇతర భాషలు నేర్చుకుంటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్న యోగి
- స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాల కోసం త్రిభాష సూత్రంపై వివాదం రాజేస్తున్నారని విమర్శ

వివరాలు 7లో..




# టిటిడి అధికారులతో నేడు సీఎం భేటీ




**తిరుపతి పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 1 :** టీటీడీ అధికారులతో సీఎం భేటీ టీటీడీ అధికారారులతో (బుధవారం) సీఎం చంద్రబాబు భేటీ కానున్నారు. టీటీడీలో పూర్తిస్థాయి ప్రక్షాళనతో పాటు అభివృద్ధి, భక్తులకు చేపట్టాల్సిన సౌకర్యాలు, ఏఐ సహకారంతో దర్శన సమయం కుదింపుపై చర్చ జరగనుంది.

అన్నప్రసాదాల నాణ్యత పెంపు, ఒబెరాయ్ హోటల్కు మరో ప్రాంతాన్ని కేటాయించడం, శ్రీవారి ఆస్తుల పరిరక్షణ, అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణం వంటి వివిధ అంశాలపై చర్చించనున్నారు.

పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా







### జిల్లా వృద్ధిరేటు 15 శాతం సాధించేలా

# కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

## జిల్లా ఇన్‌ఛార్జి అధికారి, రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి జె.నివాస్

**నంద్యాల, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్, 01 :** ఈ ఆర్థిక సంవత్సరం వాస్తవ జిడిపికి అదనంగా 15 శాతం వృద్ధి రేటు సాధించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి...ఆమేరకు క్షేత్రస్థాయిలో అమలు చేయాలని జిల్లా ఇంచార్జి అధికారి, రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి జె.నివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల స్థూల జాతీయోత్పత్తి 15% వృద్ధిరేటుపై జిల్లా కలెక్టర్ జి. రాజకుమారితో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమీక్షలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్పెషల్ ఆఫీసర్, రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి జె.నివాస్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం వాస్తవ జిడిపికి అదనంగా 15 శాతం వృద్ధి రేటు సాధించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి...ఆమేరకు క్షేత్రస్థాయిలో అమలు చేయాలని జిల్లా స్పెషల్ అధికారి జె. నివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా అభివృద్ధికి 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. గత సంవత్సరం జిల్లా గ్రాస్ డిస్ట్రిక్ట్ డొమెస్టిక్ ప్రొడక్ట్ గా 43,630 కోట్లగా ఉందని... ఈ ఏడాది వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలలో 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంతో 50,726 కోట్లకు పైగా పెంచడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా వ్యవసాయరంగంతో పాటు అనుబంధ రంగాలైన ఉద్యాన, పాడి పరిశ్రమ, చేపల పెంపకం తదితర రంగాలలో విస్తృతంగా అభివృద్ధి చేయాలన్నారు. ముఖ్యంగా రైతులకు తక్కువ ఖర్చుతో అధిక లాభం వచ్చేలా దృష్టి పెట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలలో చాలా వరకు 60:40 నిష్పత్తిలో ఉంటాయని సంబంధిత అంశాల్లో రైతులకు అవగాహన కల్పించడంతో పాటు సాయిల్ హెల్త్ కార్డ్స్, డ్రిప్ ఇరిగేషన్ పై దృష్టి సారించాలన్నారు. రైతులు ఒకే పంటకు పరిమితం కాకుండా రెండు రకాల పంటలు వేసేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారులను సూచించారు. ముఖ్యంగా చిరుధాన్యాల పెంపకం పై కూడా రైతులను మోటివేట్ చేయాలన్నారు. రైతుల ఉపయోగం కోసం నిర్మించిన మల్టీ పర్పస్ ఫెసిలిటీ గోడౌన్ లు కూడా రైతులకు లీజు ఇచ్చేలా చర్యలు తీసుకోవడంతో పాటు వాటిని శీతల గోడౌన్ లుగా మార్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా

## గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల ఏర్పాటు

సీసీ రోడ్ల నిర్మాణంలో రాష్ట్రంలో కర్నూలు జిల్లా మొదటి స్థానం

ఈ ఏడాది 8500 ఫారం పాండ్స్, 300 పశువుల తొట్టెల నిర్మాణానికి చర్యలు

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





**కర్నూలు, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 01 :** కర్నూలు జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు బాగా జరిగిందని, ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వెల్లడించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2024-25 సంవత్సరంలో సాధించిన ప్రగతి గురించి కలెక్టర్ వివరిస్తూ 2.14 లక్షల కుటుంబాలకు 89 లక్షల పనిదినాలు కల్పించి రూ.250 కోట్ల వేతనాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మెటీరియల్ పేమెంట్ క్రింద రూ.144.50 కోట్ల ఖర్చుతో సి.సి రోడ్లు, గోకులాలు, పారం ఫాండ్స్, ప్లాంటేషన్ తదితర పనులను చేపట్టడం జరిగిందన్నారు. రూ.78 కోట్లతో సుమారు 119.72 కిలోమీటర్ల మేరకు రహదారులు నిర్మించి కర్నూలు జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలించిందన్నారు. కూలీలకు రోజు వేతనం సగటున రూ. 286/- రూపాయలు కల్పించి, కర్నూలు జిల్లా రాష్ట్రంలో 2వ స్థానంలో నిలిచిందన్నారు. కుంటలు, చెరువులలో పూడిక తీత పునరుద్ధరణకు సంబంధించి 1496 పనులు చేపట్టి 149.60 కోట్ల లీటర్ల నీటిని భూమిలోకి ఇంకింపజేసి రూ.17.03 కోట్లను కూలీలకు వేతనాలుగా చెల్లించడం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, చిన్న/సన్నకారు రైతుల పొలాల్లో 981 పంట కుంటలు నిర్మించి రూ.11.77 కోట్లను వేతనాల రూపంలో కూలీలకు చెల్లించడం జరిగిందన్నారు. సుమారు 6273 కిలోమీటర్ల మేరకు కాలువల్లో పూడిక తీసి తద్వారా రూ. 92.91 కోట్లను వేతనాల రూపంలో కూలీలకు చెల్లించడం జరిగిందన్నారు. పశువులకు సుమారు 751 గోకులాలను నిర్మించి రూ.11.50 కోట్లను ఖర్చు చేయడం జరిగిందన్నారు. రూ.5.86 కోట్ల ఖర్చుతో 2186 రైతుల పొలాలలో 3774 ఎకరాలలో మామిడి, బత్తాయి, సపోటా, మునగ, నిమ్మ తదితర పండ్ల తోటల పెంపకం చేపట్టడం జరిగిందన్నారు.

**2025-26 సంవత్సరంలో నిర్దేశించుకున్న లక్ష్యాల వివరాలు :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచ ప్రాధాన్యత లో భాగంగా రాబోయే 3 మాసాలకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. కోటి రూపాయలతో 300 పశువుల తొట్టెల నిర్మాణాలను ఏప్రిల్ 10 వ తేది లోపల పూర్తి చేయడం జరుగుతుందన్నారు. రూ.54 కోట్లతో, 12 లక్షల పనిదినాలు కల్పించి 8500 సేద్యపు నీటి కుంటలు/ పంట సంజీవని పనులు మే 31వ తేది లోపల పూర్తి చేయాలని లక్ష్యంగా నిర?యించడం జరిగిందన్నారు. 138 చెరువులు/కుంటలు పూడికతీత, పునరుద్ధరణ పనులు, సుమారు 3000 కిలోమీటర్ల మేరకు కాలువల్లో పూడిక తీత పనులకు రాబోవు 3 మాసాలకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు.

కూలీలకు రోజు వేతనం సగటున 307/- రూపాయలు నిర్దేశించి, రాబోవు సంవత్సరంలో 300 కోట్ల రూపాయలు వేతన రూపంలో ఖర్చు చేయడానికి లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని కలెక్టర్ వివరించారు.

# ఇంటి దగ్గరికి ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీ







**అనంతపురం, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 1 :** గుమ్మఘట్ట మండలం తాళ్లకెర గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ల పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు , జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పరిషత్ సీఈవో రామచంద్రారెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, డ్వామా పిడి సలీమ్ భాష, జిల్లా పర్యటకశాఖ అధికారి జయకుమార్ బాబు, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ రామకృష్ణ, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పాత కలెక్టరేట్, పాత రిమ్స్ భవనాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



**వైయస్సార్ కడప జిల్లా పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్, ఏప్రిల్ 1 :** పోటీ పరీక్షల సంసిద్ధం అయ్యే విద్యార్థులు కోసం బీసీ భవన్ ను మరింత వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక పాత రిమ్స్, పాత కలెక్టరేట్లోని ప్రాంగణాలను,భవనాలను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి,కడప ఆర్టీవో జాన్ ఇర్విన్, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ముందుగా పాత రిమ్స్ లోని ఖాళీ స్థలాల ప్రాంతాలను పరిశీలించారు.అనంతరం పాత రిమ్స్ వెనుక భాగంలో నూతనంగా నిర్మించిన బీసీ వెల్ఫేర్ భవనాన్ని బీసీ సంక్షేమ శాఖ అధికారితో కలిసి మీటింగ్ హాలు ,తరగతి గదులు, ఇతర రూములను పరిశీలించారు. బీసీ వెల్ఫేర్ భవన్ ఫండ్స్, మెయింటెనెన్స్ తదితర అంశాలపై ఆరా తీశారు.బీసీ వెల్ఫేర్ భవనాన్ని మరింత వినియోగం లోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.అనంతరం పాత కలెక్టరేట్ లోని ప్రాంగణాలను, గదులను పరిశీలించి అక్కడి గత వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.అదే ప్రాంగణంలో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్టీవో జాన్ ఇర్విన్, బి.సి వెల్ఫేర్ అధికారి భరత్ కుమార్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



### పింఛన్ పంపిణి విధానాన్ని పరిశీలించిన

## జిల్లా ఇంచార్జి అధికారి, ఆర్థిక శాఖ సెక్రెటరీ జె.నివాస్





**నంద్యాల, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 1 :** పశువుల త్రాగునీటి తొట్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జిల్లా ఇంచార్జి అధికారి, ఆర్థిక శాఖ సెక్రెటరీ గ్రామ సచివాలయ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఇంచార్జి అధికారి, ఆర్థిక శాఖ సెక్రెటరీ ఎన్టీఆర్ భరోసా పథకం కింద అర్హులైన లబ్ధిదారులందరికీ సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేయాలని జిల్లా ఇంచార్జి అధికారి, ఆర్థిక శాఖ సెక్రెటరీ జె. నివాస్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం నంద్యాల మండలంలోని రాయమల్పాపురం గ్రామం ఎస్టీ కాలనీలో, నంద్యాల పట్టణం విసీ కాలనీలో సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ విధానాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి అధికారి, ఆర్థిక శాఖ సెక్రెటరీ జె.నివాస్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం కింద ప్రతి నెల ఒకటవ తేదీ ఉదయం 7 గంటలకు సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. రాయమల్పాపురం గ్రామం బీసీ కాలనీలో వృద్ధ మహిళతో స్పెషల్ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఏ ఏ పథకాలు వస్తున్నాయని... ప్రతినెలా పెన్షన్ తీసుకుంటున్నారా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెల ఒకటో తేదీన వృద్ధులు, వితంతువులకు నెలకు నాలుగు వేల రూపాయలు, దివ్యాంగులకు ఆరు వేల రూపాయల చొప్పున ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. అనంతరం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పశువుల త్రాగునీటి తొట్ల నిర్మాణ పనులకు జిల్లా ఇంచార్జి అధికారి, ఆర్థిక శాఖ సెక్రెటరీ భూమి పూజ చేశారు. అదే గ్రామంలో ఉన్న గ్రామ సచివాలయాన్ని సందర్శించి ప్రజలకు ఏ ఏ సర్వీస్ లు అందిస్తున్నారని డిజిటల్ అసిస్టెంట్ ని అడిగి తెలుసుకున్నారు. స్వీకరించిన దరఖాస్తులను ఎన్ని రోజుల లోపల పరిష్కార మార్గాలు చూపిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో వాట్సాప్ ద్వారా ఎలాంటి సేవలు ప్రజలకు అందిస్తున్నారని స్పెషల్ అధికారి అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, డ్వామా పిడి వెంకటసుబ్బయ్య సచివాలయ సిబ్బంది తదితరులు వారి వెంట ఉన్నారు.

## ప్రాజెక్టుల భూసేకరణ పనులు, రీసర్వే ప్రక్రియ వేగవంతం చేయాలి

### జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురం, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 01 :** వివిధ ప్రాజెక్టుల భూసేకరణ పనులు మరియు రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం వివిధ ప్రాజెక్టులకు భూసేకరణ, భూ కేటాయింపు మరియు రీసర్వే పనుల మీద సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రీ సర్వేలో భాగంగా 31 పైలెట్ గ్రామాలలో గ్రౌండ్ ట్రూ థింగ్ ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందని, ప్రస్తుతం గ్రౌండ్ వ్యాలిడేషన్ జరుగుతోందని, ఈ పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలన్నారు. అలాగే రీసర్వేలో ఏమైనా భూస్వాములకు అభ్యంతరములు ఉంటే వాటిని అర్జీ రూపంలో తీసుకొని, సంబంధిత వారికి నోటీసులు జారీ చేసి విచారణ జరిపి వాటిని పరిష్కరించాలన్నారు. అలాగే రీసర్వే ఉప తహసీల్దార్లు అప్పీళ్ళను స్వీకరించి వాటిని నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. రెండవ దశలో గుర్తించిన ప్రతి మండలానికి రెండు గ్రామాలలో గ్రామ సరిహద్దులు, బ్లాక్ సరిహద్దులు మరియు ప్రభుత్వ భూముల సరిహద్దులను సర్వే చేసి పూర్తి చేయాలన్నారు. రీసర్వే బృందాలు నిర్ణీత సమయంలో క్షేత్రస్థాయిలో రీసర్వే పనులకు హాజరుకావాలని, అలాగే ఎండలు ఎక్కువగా ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సర్వే మరియు భూమి రికార్డుల అసిస్టెంట్ డైరెక్టర్ కి సూచించారు. ప్రభుత్వం ఐ.వి.ఆర్.ఎస్ వ్యవస్థ ద్వారా గ్రామస్థాయిలో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ అధికారి మరియు గ్రామ సర్వేయర్ల పనితీరుపైన పరిశీలించడం జరుగుతోందని, ఈ పరిశీలనలో ఎవరి పనితీరు అయిన సరిగా లేదని గుర్తించినచో వారిపైన కఠిన చర్యలు శాఖా పరంగా తీసుకొనడం జరుగుతుందన్నారు. కావున గ్రామ రెవెన్యూ అధికారులు మరియు గ్రామ సర్వే అధికారులు వారికి వచ్చిన అర్జీలను క్షేత్ర పరిశీలన చేసి సంబంధిత వారికి నోటీసులు జారీచేసి నిర్ణీత సమయములో వాటిపైన సరియైన చర్యలు తీసుకోవాలన్నారు. భూ కేటాయింపు

తరువాయి 6లో..

## పశువుల నీటి తొట్లకు భూమి పూజ



**రైల్వే కోడూరు, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 1 :** వేసవికాలంలో మూగజీవాలకు పశుగ్రాసంతో పాటు, తాగునీరు అందించి వాటి దాహార్తిని తీర్చాలని బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రైల్వేకోడూరు శాసన సభ్యులు అరవ శ్రీధర్ అన్నారు. ఏప్రిల్ 1వ తేదీన పెనగలూరు మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్, యపాటివారి పల్లి, అనంతం పల్లి గ్రామాల్లో కొత్తగా నిర్మించనున్న పశువుల నీటి తొట్లకు శాస్త్రోక్తంగా భూమి పూజ చేశారు. ఈ వేసవిలో మూగ జీవాల దాహార్తిని తీర్చేందుకు కూటమి ప్రభుత్వం ముందస్తుగా పశువుల నీటి తొట్లను నిర్మిస్తుందని ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ తెలిపారు. పశువుల సంరక్షణలో కూటమి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, పలు శాఖ అధికారులు, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## అక్రమంగా దళితులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి




**గూడూరు, పెన్ పవర్, మార్చి 1 :** సైదాపురం మండలం ఉటుకూరు గ్రామ దళితులు మంగళవారం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అక్రమంగా దళితులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని, వారి భూములకు యాజమాన్య హక్కు కల్పించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు డి.పి. పోలయ్య డిమాండ్ చేశారు. సర్వే నెం. 359-పి2 లో ప్రభుత్వ భూమిని దళితులు సాగు చేసుకుంటుండగా, మైనింగ్ మాఫియా పోలీసుల సహాయంతో వారిపై అక్రమ కేసులు పెట్టించిందని ఆయన ఆరోపించారు. అదే సమయంలో భూస్వాములు, పెత్తందారులు ఆక్రమించిన భూములపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలేదన్నారు. భూ ఆక్రమణలను సర్వే చేసి నిరుపేదలకు భూములు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు కె. రమేష్, బి. మమత, పి. అనూష, ఎ. నాగమణి, ఎ. హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పేటేటి సత్యం నాయుడు జ్ఞాపకార్థం చలివేంద్రం ప్రారంభం



**గూడూరు, పెన్ పవర్, మార్చి 1 :** కీర్తిశేషులు పేటేటి సత్యం నాయుడు జ్ఞాపకార్థం, వారి కుమారులు పేటేటి ఇంద్రనీల్,గూడూరు జనసేన నాయకుడు పేటేటి చంద్రనీల్ ఆధ్వర్యంలో హాస్పిటల్ రోడ్డులో చలివేంద్రం ప్రారంభించబడింది. గత పదేళ్లుగా తమ తండ్రి పేరుతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా మంగళవారం చలివేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు. అలాగే త్వరలో గూడూరు ఏరియా ఆసుపత్రిలో మజ్జిగ చలివేంద్రాన్ని కూడా ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నాయీం, రాజశేఖర్, నాని, సూర్య, హర్ష, శశి, మాబాష తదితరులు పాల్గొన్నారు.

## అవమానంతో ఆత్మహత్య..



**కనగానపల్లి, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 1 :** కనగానపల్లి మండలం తగరకుంట గ్రామానికి చెందిన ఓబిరెడ్డి (వయసు 32 సంవత్సరాలు) అనే వ్యక్తి ఎంబిఎ వరకు చదువుకొని ప్రస్తుతం వ్యవసాయ పనులు చేసుకుంటూ ఉన్నాడు. ఈ క్రమంలో తగరకుంట గ్రామ సమీపంలో కె.కె.తాండ వద్ద గల వీరి వ్యవసాయ భూమి పక్కనే గల ఆనంద్ నాయక్, బాలకృష్ణ నాయక్ రవీంద్ర నాయక్, మరియు నీలి భాయ్ పొలం ఉంది. వీరి నలుగురు వారి పొలంలో చెత్తకు నిప్పు పెట్టగా ఆ నిప్పు ఓబిరెడ్డి పొలంలో గల గడ్డివాములోకి వ్యాపిస్తాయని ఓపిరెడ్డి రవీంద్ర నాయక్, ఆనంద్ నాయక్, బాలకృష్ణ నాయక్, నీలి బాయ్ లతో అగ్గి మంటలు వ్యాపించే విషయంలో ఇరువురికి వాగ్వాదం జరిగి ఆనంద్ నాయక్, బాలకృష్ణ నాయక్, రవీంద్రనాయక్, నీలి భాయ్‌లు ఓబిరెడ్డిని ఎంబిఎ వరకు చదువుకొని వ్యవసాయం చేస్తున్నావు దీనికంటే ఆత్మహత్య చేసుకుని చనిపోవడం మేలు అని అవమానకర మాటలతో కించపరచగా ఆ మాటలకు ఓబిరెడ్డి మనస్తాపం చెంది 31-3-2025 వ తేదీన రాత్రి ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. ఓబిరెడ్డి కి ఇంకా పెళ్లి కాలేదు.

## ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పెన్షన్లు పంపిణీ



**పెళ్లకూరు, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 1 :** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం. పెళ్ళకూరు మండలంలోని చావాలిలో మంగళవారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, స్థానిక నాయకులు సిద్ధయ్య నాయుడుతో కలిసి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ ప్రతినెల ఒకటవ తేదీన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ చేస్తున్నారని తెలియజేశారు. అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలో సూళ్లూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తన తండ్రి మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ప్రోత్సాహంతో, తొలి మహిళ ఎమ్మెల్యేగా డాక్టర్ నెలవల విజయశ్రీ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తుందని కొనియాడారు.

## ఉపాధి హామీ పథకం కింద కేటాయించిన లక్ష్యాలపై దృష్టి పెట్టాలి

### - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 01 :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో చేపట్టే పనులపై ఇప్పటినుండే ప్రత్యేక దృష్టి సారించి కేటాయించిన లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఎంపీడీఓ, ఏపీఓ లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఉపాధి హామీ పనుల లక్ష్య ప్రగతి సాధనపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం ఉపాధి హామీ కింద పశువులకు నీటి తొట్ల నిర్మాణం, సేద్యపు నీటి కుంటలు, పంట కాలువలను పునరుద్ధరించడం, చెరువులు/కుంటలను సమగ్రంగా అభివృద్ధి పరచడం, ఉపాధి వేతనదారుని దినసరి వేతన్ని పెంచడం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ఇప్పటి నుండే కేటాయించిన లక్ష్యాన్ని సాధించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపీడీఓ, ఏపీఓలను ఆదేశించారు. పశువుల మంద గుంపుగా ఉన్న, నీటి వసతి ఉన్న ప్రదేశాలలో పశువులకు నీటితొట్ల పనులను ప్రారంభించాలన్నారు. ఇందులో భాగంగానే నంద్యాల మండలం రాయమల్వాపురం గ్రామంలో జిల్లా ఇన్ఛార్జి అధికారి, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శిచే పశువుల నీటి తొట్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశామన్నారు. జిల్లాలో 537 పశువులకు నీటితొట్ల నిర్మాణ పనులను ఈనెల 10వ తేదీ లాగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేసిన కలెక్టర్ పి.రంజిత్ బాషా





**కర్నూల్, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 1 :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద వితంతువు పెన్షన్ అరుణ జ్యోతి, వృద్ధాప్య పెన్షన్ దేవర్ల నరసింహులు, వితంతువు పెన్షన్ శంకరమ్మ, వృద్ధాప్య పెన్షన్ భీమక్క, వృద్ధాప్య పెన్షన్ లలితా బాయ్ , వృద్ధాప్య పెన్షన్ రాగప్ప ల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ మొత్తాన్ని అందజేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

## నాటు సారా లేకుండా కట్టు దిట్టమైన చర్యలు చేపట్టండి

### ఎక్సైజ్ డిపి ఈవో గోవింద నాయక్



**ధర్మవరం పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 1 :** నాటు సారా లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని పుట్టపర్తి డిపి ఈవో గోవింద నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ధర్మారం పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని పలు ఫైలను కూడా వారు తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నవోదయ 2.0 లో మొదటి దశ పూర్తి కావడం జరిగిందని, రెండవ దశ లో కేసులు బనాయించడం, నాటు సారా లేకుండా పూర్తి దశలో విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఎక్కడినుండి కూడా ఫిర్యాదులు అందితే హుటాహుటిన సమస్యను పరిష్కరించి కేసులను నమోదు చేయాలన్నారు. మొత్తం నవోదయ 2.0 లో నాలుగు దశలు ఉన్నాయని తెలిపారు. బైండోవర్స్‌పై పూర్తి శ్రద్ధ వహించాలని తెలిపారు. ఎక్సైజ్ చట్టం ప్రకారం అధికారులు సిబ్బంది తప్పనిసరిగా తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి డిటిఎఫ్ హరికృష్ణ, ఎక్సైజ్ సీఐ చంద్రమణి,స్థానిక ఎక్సైజ్ ఎస్ఐలు నాగరాజు, చాంద్ బాషా సిబ్బంది పాల్గొన్నారు.


## పాపిరెడ్డిపల్లిలో జరిగిన హత్య కేసును చేదించిన రామగిరి పోలీసులు

### ఇద్దరు అరెస్టు.. డిఎస్పి హేమంత్ కుమార్



**ధర్మవరం, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 1 :** ధర్మవరం డివిజన్ పరిధిలోని రామగిరి మండలం పాపిరెడ్డి పల్లి గ్రామంలో మార్చి 30వ తేదీ జరిగిన ఘర్షణలో మజ్జిగ లింగప్ప మృతి చెందిన కేసును రామగిరి పోలీసులు ఒక్క రోజులోనే చేదించారు. ఈ సందర్భంగా డిఎస్పి హేమంత్ కుమార్ ధర్మవరం పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో హత్య కేసు చేదించిన వివరాలను వారు వెల్లడించారు. అనంతరం వారు మాట్లాడుతూ మార్చి 30వ తేదీన జరిగిన ఘర్షణలో తీవ్రంగా గాయపడిన మజ్జిగ లింగన్న ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగిందని తెలిపారు. ఫిర్యాదు దారుని కుమారుడు మనోహర్ తన అత్త ఇంటికి వెళుతుండగా నిందితులు ఆదర్శ్ అతని అనుచరులు అతడిని అభ్యంతరంగా హేళన చేయడం జరిగిందని, ఈ విషయం ఫిర్యాదుదారునికి మొబైల్ ద్వారా తెలియడంతో ఆమె భర్త మజ్జిగ లింగన్న (వయసు 55 సంవత్సరాలు తండ్రి లేట్ మల్లప్ప) నిందితులను తన ఇంటి ముందు కూర్చొని ప్రశ్నించడం జరిగిందన్నారు ఈ నేపథ్యంలో ఆదర్శ్, నాయుడు వారి ఇంటికి వచ్చి మజ్జిగ లింగన్నను కట్టెలతో తలపై తీవ్రంగా కొట్టడం జరిగిందన్నారు. ఫలితంగా అతనికి తీవ్ర రక్త గాయాలు కావడం జరిగిందన్నారు. గాయపడిన మజ్జిగ లింగన్నను హుటా హుటిన అనంతపురంలోని కిమ్స్ ఆసుపత్రిలో తరలించగా చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మరణించడం జరిగిందని తెలిపారు. ఈ ఘటనపై మృతుని భార్య ఫిర్యాదు మేరకు రామగిరి ఎస్సై మర్డర్ కేసుగా నమోదు చేసి దర్యాప్తును చేయడం జరిగిందన్నారు. ఈ హత్య కేసును నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి పరారీలో ఉన్న నిందితులను పట్టుకునేందుకు రామగిరి ఎస్సై శ్రీధర్ నేతృత్వంలో డిఎస్పి ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొత్తం మీద ఈ బృందాలు శ్రమించి నిందితులను గుర్తించి అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. అరెస్టు అయిన వారిలో ధర్మవరపు ఆదర్శ్ రామగిరి మండలం పాపిరెడ్డి పల్లి గ్రామం, ధర్మవరపు మనోజ్ రామగిరి మండలం పాపిరెడ్డి గ్రామం అని తెలిపారు. ఈ నిందితులను మంగళవారం ఉదయం 9 గంటల సమయంలో రామగిరి గ్రామ శివారులోని కరెంట్ ఆఫీస్ వద్ద అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కేసును విజయవంతంగా సాధించడంలో కీలకంగా వ్యవహరించిన రామగిరి సీఐ శ్రీధర్ను వారి పోలీస్ సిబ్బందిని ధర్మవరం డిఎస్పి హేమంత్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ విభాగం న్యాయంగా నిష్పక్షపాతంగా పనిచేసే నిందితులను అరెస్టు చేయడంలో నిరంతరం కృషి చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగిరి సీఐ శ్రీధర్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## విజయవాడ వాసులకు సీఎం గుడ్ న్యూస్..



**విజయవాడ పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 1 :** విజయవాడ వాసులకు సీఎం చంద్రబాబు గుడ్న్యూస్ చెప్పారు. నగర బైపాస్ రోడ్డుకు సీఎం పచ్చ జెండా ఊపారు. కాగా.. ముందు అనుకున్న ప్రణాళిక ప్రకారం బైపాస్ పూర్తి చేసి.. జూన్ ఆఖరు నాటికి వాహనాల రాకపోకలకు అనుమతిస్తారు. రాజధాని ప్రాంతంలో ముమ్మరంగా కార్యలాపాలు ప్రారంభమైన నేపథ్యంలో ఈ ప్రాంతం మీదుగా వెళ్లే బైపాస్ వెంటనే అందుబాటులోకి వచ్చేలా చూసేందుకు సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారు.

## పశువుల తాగునీటి నిర్మాణ పనులు శంకుస్థాపన





**నంద్యాల, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 1 :** నంద్యాల మండలం రాయమల్వాపురం గ్రామంలో పశువుల త్రాగునీటి తొట్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న జిల్లా ఇన్చార్జి అధికారి, ఆర్థిక శాఖ సెక్రెటరీ జె.నివాస్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, గ్రామీణ రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.పాశిం



**గూడూరు, పెన్ పవర్, మార్చి 1 :** గూడూరు పట్టణంలోని 3వ వార్డు, జనార్దన్ రెడ్డి కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు. లబ్ధిదారులు తమకు అందిన పెన్షన్‌తో సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. పెన్షన్ పంపిణీ అనంతరం డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పేదల జీవనోన్నతి లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్క లబ్ధిదారుడికి నిర్దేశిత సమయంలో పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## పర్యావరణాన్ని కాపాడుదాం... ప్లాస్టిక్ నిర్మూలిద్దాం...

### మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కడప




**కడప, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 1 :** కడప నగరం స్థానిక మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కేంద్ర కార్యాలయంలో పర్యావరణాన్ని కాపాడుదాం...ప్లాస్టిక్ ను నిరోధిద్దాం.. ఓ మంచి సంకల్పంతో కడప కడప నగరంలోని కేంద్ర కార్యాలయంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ చైర్మన్ ఎన్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో కడప టౌన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ శాంతి సమాధి నిర్మాణమే మానవతా ధ్యేయమ, అందులో భాగంగా పర్యావరణాన్ని పరీక్షిద్దాం.. ప్రాణకోటిని కాపాడుదాం... అందులో భాగంగా ప్లాస్టిక్కు సమూలముగా నిర్మూలించే విధంగా సమాజములో ప్రతి ఒక్కరూ ఇదే సంకల్పంతో ప్లాస్టిక్ కవర్లను వాడకూడదు, అలాగే మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సరఫరా చేసిన క్లాత్ సంచులను మాత్రమే ప్రతి ఒక్కరూ వాడాలని మానవతా సభ్యులకు సూచించారు. మీ చుట్టుపక్కల వారికి అందరికీ ఆదర్శవంతంగా, క్లాత్ బ్యాక్ వాడే విధంగా విద్యార్థిని విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, విద్యార్థులు నైతిక విలువలు, మొదలైన విషయాలను ప్రస్తావించారు. కేంద్ర నియంత్రణ మండలి రాటాల గోపి మాట్లాడుతూ మానవతా సభ్యుల ఆధ్వర్యంలో ఆత్మీయ సహకారంతో కడప పట్టణంలో మానవతా సేవలు గురించి వివరించారు. రాటాల గోపి మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించే విధముగా అనేక సేవా కార్యక్రమాలు విస్తృతంగా ప్రచారం జరుగుతోంది అని అందులో భాగంగా కడపలో క్లాత్ బ్యాగులు సరఫరా చేయడం జరుగుతున్నదని, ప్రతి మానవతా సభ్యులకు, మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ఆత్మీయ సహకారం అందించిన వారికి అందరికీ బ్యాగులు అందజేయడం జరిగినది. పిఆర్‌సి సుబ్బరాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల దశ నుండి పర్యావరణము పరిరక్షణ కోసం ప్లాస్టిక్ బ్యాగ్స్ నిరోధించి గుడ్డ సంచులను వాడాలి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమస్త ప్రాణ కోటిని కాపాడుదాం... అందులో భాగంగా బివి సుబ్బారాయుడు మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత శాంతి రథాలు, ఉచిత అంబులెన్స్ సేవలు మరువలేనివి అని కొనియాడారు. డైరెక్టర్ సుబ్బయ్య మాట్లాడుతూ మానవతా సేవలు గురించి, రక్తదాన శిబిరాలు, విద్యార్థుల స్కాలర్షిప్లు, అనేక సేవ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సమ్మి రెడ్డి కృష్ణారెడ్డికి కొత్త సంవత్సరం డైరీ పుస్తకాలు, క్లాత్ సంచులు చైర్మన్ రామచంద్రారెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో చైర్మన్ రామచంద్రారెడ్డి , రాటాల గోపి ,సుబ్బరాయుడు సుబ్బరాయుడు, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం రైల్వే స్టేషన్ ఆధునికరణ



**ధర్మవరం పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 1 :** ధర్మవరం రైల్వే స్టేషన్ ఆధునికరణకు మరింత చర్యలు చేపడతాం.. గుంతకల్ రైల్వే డివిజనల్ కమర్షియల్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ విల్సన్ బాబు. ధర్మవరం రైల్వే స్టేషన్ ఆధునీకరణకు మరిన్ని చర్యలు చేపడతామని గుంతకల్ రైల్వే డివిజనల్ కమర్షియల్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ విల్సన్ బాబులు తెలిపారు. ఈ సందర్భంగా వారు ధర్మవరం రైల్వే స్టేషన్ స్టేషన్ మేనేజర్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రైల్వే నిర్మాణ పనులను ప్లాట్ఫారము, విశ్రాంతి గది, బుకింగ్ కౌంటర్, తదితర వాటిని కూడా పరిశీలించడం జరిగిందని తెలిపారు. అనంతరం ప్లాట్ఫారం వద్ద డ్రైనేజ్ నీరు బయటకు వస్తున్నాడంతో ప్రయాణికులు దుర్వాసన భరించలేకపోతున్నారని రైల్వే డివిజన్ కమిటీ సభ్యులు భీమనేని ప్రసాద్ నాయుడు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లారు. స్పందించిన అధికారులు ధర్మవరం రైల్వే స్టేషన్ లో అన్ని సమస్యలను తప్పక పరిష్కరిస్తామని వారు స్పష్టం చేశారు. ధర్మవరం రైల్వే స్టేషన్ ఆధునికరణ కోసం 7.50 కోట్లకు గాను పేస్-1 కింద రూ.3.50 కోట్లు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. రైల్వే స్టేషన్ లో జి ఆర్ పి ఆర్ పి ఎఫ్ భవనాలు చాలా పాతవి కావడంతో వాటి స్థానంలో నూతన భవనాలు నిర్మించడానికి నిధులు కూడా మంజూరు కావడం జరిగిందని తెలిపారు. త్వరలోనే టెండర్లను పిలిచి నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. రైల్వే ఆసుపత్రి నిర్మించడానికి విశేష కృషి చేస్తున్నామని, విశ్రాంతి గదిలో ,ప్రతి ప్లాట్ఫారం వద్ద గల మరుగుదొడ్లు ఏర్పాటు చేయడానికి కూడా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా రైల్వేటేషన్ నుంచి పుట్టపర్తి వెళ్లడానికి మరిన్ని బస్సులను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గుడ్ సెట్ కొట్టాల వైపు నుంచి వచ్చే ప్రయాణికుల కోసం బుకింగ్ కౌంటర్ ను ఏర్పాటు చేయడం కూడా జరుగుతుందని తెలిపారు. కొన్ని సంవత్సరాల కిందట గల కట్టడాలను మొత్తం తొలగించడం జరుగుతుందని 2.5 లక్షల రూపాయలతో కెపాసిటీ ట్యాంకులు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదేవిధంగా ప్రయాణికుల సౌకర్యం కేంద్రం అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ చల్లా నరసింహనాయుడు కమర్షియల్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, సీనియర్ సెక్షన్ సివిల్ ఇంజనీర్ ఉమేష్ కుమార్, కమర్షియల్ ఇన్స్పెక్టర్ బాబూజీ రావు, ధర్మవరం స్టేషన్ వినియోగదారుల సలహా కమిటీ సభ్యుడు కాశీ విశ్వనాథ్, వంకదారి నాగరాజు, కోటి వెంకటేశులు, భీమనేని ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన డా.పాశిం సునీల్ కుమార్



**గూడూరు, పెన్ పవర్, మార్చి 1 :** నియోజకవర్గంలో పలు సమస్యలను పరిష్కరించేందుకు, అలాగే అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ శాసన సభ్యులు డాక్టర్.పాశిం సునీల్ కుమార్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ను ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను వివరించి, వీటికి తగిన పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.

# వాట్సాప్ ద్వారా పౌర సేవలు విస్తృతం చేయండి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 01 :** గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా చేపట్టిన సర్వేలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపిడిఓ, మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి సచివాలయ సర్వీసులు, ఉపాధి హామీ, హౌసింగ్ అంశాలపై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా చేపట్టిన సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వర్క్ ఫ్రమ్ హెూమ్, మిస్సింగ్ ఎంప్లాయ్ సిటిజన్స్, ఇమేజ్ క్యాప్చరింగ్, జియో కోఆర్డినేట్స్ లో తక్కువ శాతం పెండింగ్ లో పెండింగ్ లో ఉందని వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వర్క్ ఫ్రం హెూమ్ కు సంబంధించి ఇంకా 2,61,835 మంది పెండింగ్ ఉన్నారని అందులో నంద్యాల (అర్బన్), పాములపాడు, ఆత్మకూరు, ఆళ్లగడ్డ (అర్బన్), గోస్పాడు, సిరివెళ్ల, డోన్ (అర్బన్), నంద్యాల (అర్బన్), బేతంచెర్ల (రూరల్), బనగానపల్లె (రూరల్) పెండింగ్ లో ఉన్నాయని వెంటనే పూర్తి చేసేందుకు ఎంపిడిఓలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మిస్సింగ్ ఎంప్లాయ్ సిటిజన్స్ కు సంబంధించి ఆత్మకూరు (రూరల్), కొలిమిగుండ్ల, రుద్రవరం, బనగానపల్లె, సిరివెళ్ల, నందికొట్కూరు, ఆళ్లగడ్డ (అర్బన్), జూపాడు బంగ్లా మండలాల్లో 3636 మంది ఎంప్లాయిస్ డేటా పెండింగ్ లో ఉందని డిఎల్డిఓలు సచివాలయ సిబ్బందిచే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇమేజ్ క్యాప్చరింగ్, జియో కోడ్నెట్స్ కు సంబంధించి ఇంకా 12వేలు పెండింగ్ లో ఉన్నాయని అందులో ఆత్మకూరు (రూరల్), పాములపాడు, కొలిమిగుండ్ల, బనగానపల్లె, బేతంచెర్ల (రూరల్), ఆళ్లగడ్డ (అర్బన్), డోన్, నందికొట్కూరు మండలాలలో పెండింగ్ ఉన్నాయని, ఈ కేవైసీ కి సంబంధించి ఇంకా 2,68,182 పెండింగ్ ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అదే విధంగా ఎన్పిసిఐ, నాన్ రెసిడెన్ట్, చిల్డ్రన్ విథౌట్ ఆధార్ తదితర సర్వేలను పూర్తి చేయించాలన్నారు. సచివాలయ సిబ్బంది ఇన్ అండ్ ఔట్ హాజరు శాతాన్ని కచ్చితంగా పాటించాలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు కూడా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. హౌసింగ్‌కు సంబంధించి అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడానికి గాను రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సహాయాన్ని అర్హులైన లబ్ధిదారులకు తెలియజేసి గృహాలు నిర్మించుకునేలా మోటివేట్ చేయాలన్నారు. ఆత్మకూరు, ఆళ్లగడ్డ, పగిడ్యాల, ఆత్మకూరు (అర్బన్), డోన్, జూపాడుబంగ్లాలోని లబ్ధిదారులందరికీ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందన్న అదనపు ఆర్థిక సహాయం గురించి తెలియజేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన 7 వేల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక సరిగా తీసుకోవాలన్నారు. శ్రీశైలం, మహానంది, జూపాడుబంగ్లా మండలాల్లో ఒక్క ఇల్లు కూడా స్టేజ్ కన్వర్షన్ కు రాలేదని నిర్మాణ పనులు వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని హౌసింగ్ ఏఈలను కలెక్టర్ ఆదేశించారు. రూఫ్ లెవెల్, రూఫ్ కాంక్రీట్ స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలపై దృష్టి పెడితే పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యే అవకాశం ఉందన్నారు.

# ధర్మవరంలో సిఐటియు నిరసన ర్యాలీ







**ధర్మవరం పెన్ పవర్ ఏప్రిల్ 1 :** ఆప్కాస్‌ను రద్దు చేస్తే, రాష్ట్రవ్యాప్తంగా కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలనీ, మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ధర్మవరంలో నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ధర్మవరం సిఐటియు ఆఫీస్ నుంచి కళాజ్యోతి కాలేజ్ సర్కిల్ మీదుగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ జేవి రమణ, కో కన్వీనర్ టి అయుబ్ ఖాన్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా మున్సిపల్ కార్మికులకు రెగ్యులర్ చేస్తామని., సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తామని, కాంట్రాక్ట్ పద్ధతిని రద్దు చేస్తామని హామీ లు ఇవ్వడం జరిగింది. కానీ అధికారంలోకి వచ్చిన పది నెలల తర్వాత కార్మికులను నట్టేట ముంచే విధంగా ఆప్కాస్ పద్ధతిని రద్దుచేసి కాంట్రాక్ట్ పద్ధతిని మరల అమలు చేయాలని ప్రతిపాదనలు కూటమి ప్రభుత్వం రూపొందిస్తున్నదని, గతంలో వైయస్సార్ ప్రభుత్వం కాంట్రాక్ట్ పద్ధతిని రద్దుచేసి అప్కాస్ విధానాన్ని అమలు చేసి కార్మికులకు వేతనాలు పెంచి కార్మికులను రెగ్యులర్ చేయకపోయినా కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసి ప్రతి నెల వేతనాలు వచ్చే విధంగా ఆప్కాస్ పద్ధతిని తీసుకొని వచ్చి కార్మికులను ఆదుకున్నరని, కానీ కూటమి ప్రభుత్వం ఆప్కాస్ ను రద్దు చేయాలని ఆలోచిస్తున్నారని ఇటువంటి దుర్మార్గమైన ఆలోచనలను వెంటనే విరమించుకోవాలని, గతంలో చంద్రబాబు ప్రభుత్వం కార్మికులను అనేక రకాలుగా ఇబ్బంది పెట్టినందుకు అధికారాన్ని కోల్పోయి తిరిగి అధికారంలోకి రావడానికి కార్మికులకు అనేక రకమైన మోసపూరిత మైన హామీలు ఇచ్చి ఆ హామీలను అమలు చేయకుండా కార్మికులను మరింత ఇబ్బందులు గురి చేసె పద్ధతులు అమలు చేయాలనుకోవడం కార్మికులకు మోసం చేయడమేనని అన్నారు.

ఈరోజు స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్ర అని, పాలకులు చెపుతున్నారంటే అది కేవలం మున్సిపల్ కార్మికులు చేస్తున్న పారిశుద్ధ్య, పరిశుభ్రత కారణంగానే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర అనిచెప్పుకోవడానికి గాని. చంకలు గుద్దుకోవడానికి గాని అవకాశం ఉంటుందని, అటువంటిది కార్మికులకు నష్టం కలిగించే విధానాలు తీసుకొని వస్తే రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికులను కలుపుకొని అనేక రకమైన పోరాటాలు సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహిస్తామని ఇప్పటికైనా కార్మికులకు నష్టం కలిగించే పద్ధతులు మానుకోవాలన్నారు.

చేతనైతే మంచి చేయాలే తప్ప కార్మికులకు నష్టం కలిగించరాదని వారు ఈ సందర్భంగా ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ హైదర్ వలీ సిఐటియు నాయకులు, మున్సిపల్ పారిశుద్ధ కార్మిక పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎం బాబు, ముకుంద, కోశాధికారి లక్ష్మీ ఓబులేసు, మరియు కమిటీ సభ్యులు, కార్మికులు ,ఇంజనీరింగ్ కార్మిక జిల్లా అధ్యక్షులు బొగ్గు నాగరాజు , పట్టణ కమిటీ అనిల్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## నేడు జంగిటి వెంకట సుబ్బారెడ్డి ప్రమాణ స్వీకార మహెూత్సవం

### మంత్రి సత్య కుమార్ యాదవ్



**కడప పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 1 :** ఏప్రిల్ 2వ తేదీ బుధవారం జిల్లా అధ్యక్షులుగా జంగిటి వెంకట సుబ్బారెడ్డి ప్రమాణ స్వీకార మహెూత్సవం కడపలోని "హరిత హెూటల్ నందు ఘనంగా జరుగును. ముఖ్య అతిధులుగా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మాత్యులు వై.సత్య కుమార్ మరియు చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి ప్రభుత్వ విప్, జమ్మలమడుగు శాసనసభ్యులు విచ్చేస్తున్నారు.

## బ్రిటన్‌ను వీడనున్న ప్రముఖ పారిశ్రామికవేత్త లక్ష్మీ విత్తల్



**అంతర్జాతీయ పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 1 :** ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆర్సెలార్ మిత్తల్ మాజీ సీఈవో లక్ష్మీ మిత్తల్ బ్రిటన్‌ను వీడనున్నారు. దాదాపు మూడు దశాబ్దాలుగా అక్కడే నివసి స్తున్న ఆయన.. యూకే ప్రభుత్వం తీసు కున్న నిర్ణయంతో ఆ దేశాన్ని వీడాలని అనుకున్నట్లు సమాచారం. నాన్ డోమ్ పన్ను విధానాన్ని రద్దుచేయాలని బ్రిటన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ పన్ను విధానం కింద యూకేలో నివసించే వారు విదేశాల్లో సంపాదించిన ఆదాయంపై బ్రిటన్ ప్రభుత్వానికి ఎలాంటి పన్ను చెల్లించ నక్కర్లేదు. అయితే ఇప్పుడు ఈ విధానాన్ని రద్దు చేయాలని అక్కడి ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఆయన ఏప్రిల్‌లో కొత్త నిబంధనలు అమలులోకి రాకముందే యూకే నుంచి వెళ్లిపోయే అవకాశం ఉంది. ఆయన యూకేను వీడి సంపన్నులకు ఆకర్షణీయమైన పన్ను ప్రోత్సాహ కాలను అందించే దుబాయ్, స్విట్జర్లాండ్, ఇటలీ వంటి దేశాలకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారని వార్తలు వస్తున్నాయి. మిట్టల్ 1995లో యూకేకు వెళ్లారు. ఫోర్బ్స్ అంచనా ప్రకారం, మిత్తల్ సంపద 14.9 బిలియన్ పౌండ్లుగా ఉంది.

## సేవకలకు ప్రోత్సాహక అవార్డులు ఇవ్వడం అభినందనీయం

### - మాజీ సర్పంచ్ గూడూరు ప్రభవత్తమ్మ



**నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, ఏప్రిల్ 1 :** నాయుడుపేట మండలంలో వివిధ శాఖల్లో పలు రకాల సేవ కార్యక్రమాలు చేసే వారికి ప్రోత్సాహక అవార్డులు ఇచ్చి మరింత ప్రోత్సహించడం అభినందనీయమని నాయుడుపేట మాజీ సర్పంచ్ గూడూరు ప్రభవతమ్మ తెలిపారు. సీనియర్ జర్నలిస్టు, తిరుపతి జిల్లా వినియోగదారుల హక్కుల పరిరక్షణ ఫోరం ఉపాధ్యక్షులు ఎన్ ఏవీ కుమార్ ఆధ్వర్యంలో సుమారు 25 మందికి ఉగాది పండగ పురస్కరించుకొని ఉత్తమ సేవ అవార్డు ప్రధానం కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో మాజీ సర్పంచ్ గూడూరు ప్రభవతమ్మ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ లో 35 సంవత్సరాలుగా ఖాతాదారులకు పలు రకాల సేవ కార్యక్రమాలు అందించిన కంచి. సురేంద్ర బాబు, దాతల సహకారంతో ప్రభుత్వాసుపత్రిలో వేలాది మంది పేద రోగులకు అన్నదానం ఇతర సేవా కార్యక్రమాలు చేపట్టిన దివాగ్యరాలు క్రిష్ణవేణి లకు ఉత్తమ సేవ అవార్డు లను అందజేశారు.

# వివిధ పనుల శంకుస్థాపనలు...

## రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు... కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్...





**అనంతపురం, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 1 :** గుమ్మఘట్ట మండలం తాళ్లకెర గ్రామంలో రైతు రామప్పకు చెందిన పశువుల షెడ్‌ను ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. ప్రారంభించారు.

# వైఎస్ఆర్‌సీపీలో ఎస్సీలకు పెద్ద పీట



**శ్రీకాళహస్తి , పెన్ పవర్ ప్రతినిధి ఏప్రిల్ 1 :** వైఎస్ఆర్సిపి తిరుపతి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నియమించిన పసల కృష్ణయ్య శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు ఘనంగా సత్కరించారు. పసల కృష్ణయ్యకి పుష్పమాలలు వేసి పూల అలంకరించి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. పార్టీ అధికారంలో లేనప్పుడే పార్టీని కాపాడుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రభుత్వం ద్వారా ప్రజలకు న్యాయం జరిగేలా చేయడమే మన ప్రథమ కర్తవ్యంగా పని చేద్దామని అంజూరు తారక శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి వైఎస్ఆర్సిపి పార్టీ సమన్వయకర్త బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆశీస్సులతో పసల కృష్ణయ్య ఎస్సీ సెల్ అధ్యక్షులుగా కావడం మనందరికీ గర్వకారణం అని, ఆది నుంచి పార్టీ కోసం కష్టపడుతున్న నాయకుడని కొనియాడారు. నన్ను పిలిచి అభినందించినందుకు అంజూరు తారక శ్రీనివాసులు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వయ్యాల కృష్ణం రెడ్డి, దేవస్థానం మాజీ పాలకమండలి సభ్యులు సాధనమున్న రాయల్,బుల్లెట్ జయశ్యామ్ మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్, నియోజవర్గ యువత అధ్యక్షులు శ్రీవారి సురేష్,,మైనార్టీ సెల్ అధ్యక్షుడు పఠాన్ ఫరీద్,వైయస్సార్సీపి నాయకుల కొల్లూరు హరినాథ్ నాయుడు, వెంకటేశ్వర్లు, పుట్టం రాజా, మైనంపాటి మస్తాన్ వేలూరు రమేష్,కళ్యాణ్, ముని కుమార్, ప్రసాద్, ఈశ్వర్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

## మొరాయించిన ప్రైవేట్ పాఠశాల బస్సు.. నెట్టుతున్న విద్యార్థులు..!




**శ్రీకాళహస్తి , పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 1 :** శ్రీకాళహస్తిలోని ఓ ప్రైవేట్ పాఠశాల బస్సు మంగళవారం ట్రాఫిక్ మధ్యలో ఆగిపోయింది. దీంతో విద్యార్థులు వాహనాన్ని తోస్తూ ఉండటాన్ని చూసి స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫీజులు అధిక మొత్తంలో వసూలు చేసే పాఠశాల యజమాన్యం బస్సుల కండిషన్లపై శ్రద్ధ పెట్టడం లేదనడానికి ఇదే నిదర్శనమని అంటున్నారు. అధికారులు ఇటువంటి పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## రైతుల భూములకు పట్టాలు మంజూరు చేయాలి : ఎమ్మెల్యే డా.పాశిం



**గూడూరు, పెన్ పవర్, మార్చి 1 :** కోట మండలం వెంకన్నపాలెం గ్రామంలో రైతులు అనేక ఏళ్లుగా సాగు చేసుకుంటున్న గర్భ ఖండ్రిగ భూములకు ఇప్పటికీ పట్టాలు మంజూరు చేయడం లేదని, వీటిని రైతులకు కేటాయించాలని కోరుతూ శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ రైతులతో కలిసి తిరుపతిలో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. రైతుల పరిస్థితి, వారి భవిష్యత్తు దృష్ట్యా ఈ భూములను మంజూరు చేయాలని కోరుతూ రైతులు తమ సమస్యలను అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ, రైతులకు న్యాయం జరిగేలా అన్ని విధాలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.


## నీటి తొట్టి ప్రారంభోత్సవం...





**అనంతపురం పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 1 :** గుమ్మఘట్ట మండలం తాళ్లకెర గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద పశువుల నీటి తొట్టెకు ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుతో కలిసి భూమి పూజ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.

## ట్రంప్ తొలి విదేశీ పర్యటన.. ఆ దేశాలకే



**అంతర్జాతీయం పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 1 :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విదేశీ పర్యటనలకు వెళ్లనున్నారు. రెండోసారి ప్రెసిడెంట్గా ప్రమాణం చేసిన తర్వాత ఇది ట్రంప్కి తొలి విదేశీ పర్యటన. ఇందులో భాగంగా ఆయన గల్ఫ్ దేశాలైన సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈలను సందర్శించనున్నారు. ఈ పర్యటన మే నెలలో ఉండనున్నట్లు వైట్ హౌస్ వర్గాలు తెలియజేశాయి. గల్ఫ్ దేశాలను ట్రంప్ సందర్శించనుండటం ప్రాముఖ్యతను సంతరించుకుంది.

## స్పేస్ నుంచి ఇండియా అద్భుతంగా ఉంది

### అద్భుతమైన ప్రజాస్వామ్యంలో విశాల భారత్ : సునీత



**అమరావతి పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 1 :** అంతరిక్షం నుంచి భారత్ అద్భుతంగా ఉందని సుదీర్ఘకాలం స్పేస్లో గడిపి ఇటీవలే భూమిపైకి వచ్చిన నాసా వ్యోమగామి సునీత విలియమ్స్ తెలి పారు. తాను, విల్మోర్ హిమాలయాల మీదుగా వెళ్లినప్పుడు మంచి ఫొటోలు తీసినట్లు చెప్పారు. త్వరలో నాసా చేపట్టబోయే మిషన్లో ఐఎన్డి ఎయిరో ఫోర్స్ పైలట్ శుభాంశు శు క్లా అంతరిక్షంలోకి వెళ్లనుండటం మంచి పరిణామమని పేర్కొన్నారు. అద్భుతమైన ప్రజాస్వామ్యం ఉన్న భారత్ గొప్ప దేశమని ఆమె కొనియాడారు.

## తిరుమల దర్శనం టికెట్లు కోసం ఇలా చేయండి



**తిరుపతి పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 1 :** ఓం నమో వెంకటేశాయ దాదాపు 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షలు అయిపోయిన తల్లిదండ్రులు వాళ్ళ పిల్లలతో పాటు తిరుమల తిరుపతి వెళ్లే అవకాశం ఉంది. తిరుపతి వెళ్లే ప్రయాణికులు, భక్తులు మీకు 300 రూపాయలు టికెట్లు కనుక లేకపోతే దయచేసి కింద చెప్పిన విధంగా చేయండి. మీకు దర్శనం 3 నుంచి 5 గంటల్లోనే కంప్లీట్ అవుతుంది. ఎస్ఎస్డి టోకెన్స్ తిరుపతిలో రాత్రి 9 గంటల నుంచి ఉచిత దర్శనం టోకెన్లు ఇస్తారు, ఇచ్చు ప్రదేశాలు శ్రీనివాసం – ఆర్టీసీ బస్టాండ్ దగ్గర విష్ణు నివాసం –రైల్వే స్టేషన్ ఎదురుగా భూదేవి కాంప్లెక్స్ – అలిపిరి దగ్గర టోకెన్లు తిరుపతిలో 10,000 టికెట్స్ ప్రతిరోజు రాత్రి 9 గంటలకు టికెట్లు ఇవ్వడం మొదలవుతుంది శ్రీనివాసం బస్టాండ్ దగ్గర , విష్ణు నివాసం రైల్వే స్టేషన్ దగ్గర మరియు భూదేవి కాంప్లెక్స్ ఈ మూడు కౌంటర్లలో ఎస్ఎస్డి టోకెన్ టికెట్లు ఇవ్వడం జరుగుతుంది. ఈ టికెట్లు పొందిన భక్తులు మూడు నుంచి నాలుగు గంటల్లో దర్శనం పొందే అవకాశం ఉంటుంది. కచ్చితంగా ఆధార్ కార్డు జిరాక్స్ ప్రింట్ ఉంటేనే టికెట్ ఇస్తారు ఫోన్‌లో ఆధార్ కార్డు చూపిస్తే టికెట్ ఇవ్వరు భక్తులు గమనించగలరు సంబంధించిన రోజు టికెట్ల కోట కంప్లీట్ అవుతే టికెట్స్ ఇవ్వటం ఆపుతారు భక్తులు గమనించగలరు.

## తపాలా ఉద్యోగుల సమస్యలపై గోడపత్రిక ఆవిష్కరణ




**శ్రీకాళహస్తి , పెన్ పవర్ ప్రతినిధి ఏప్రిల్ 1 :** శ్రీకాళహస్తిలోని ప్రధాన పోస్ట్ ఆఫీసులో తపాలా ఉద్యోగుల సమస్యలపై మంగళవారం గోడపత్రికల ఆవిష్కరణ చేశారు. కేంద్ర ప్రభుత్వం పోస్టల్ డిపార్ట్మెంట్ను ప్రైవేటీకరణ చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా యుపీఎస్ విధానం అమలుకు నిరసనగా ఈనెల 6,7, 8 తేదీలలో శ్రీకాళహస్తిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు తపాల ఉద్యోగ సంఘం నాయకులు మురళీ, వెంకటేశ్వర్లు తెలిపారు.

# ఏర్పేడు మండలం ప్రభుత్వ పాఠశాలల ప్రహరీ గోడలు నిర్మాణానికి వినతి

## జడ్పీటీసీ డా.కావేరి తిరుమలయ్య



శ్రీ కాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 1 : శ్రీ కాళహస్తి ఎంఎల్ఏ శ్రీ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనల తో ఏర్పేడు మండలం జడ్పీటీసీ డా కావేరి తిరుమలయ్య ఈ రోజు తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎన్ వెంకట నాగేంద్ర కుమార్ కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మండలం లోని మొత్తం పాఠశాలలు వాటికి సంబంధించి వివిధ అవసరాలు అందులో ప్రత్యేకించి ప్రహరీ గోడల లేని పాఠశాలల గురించి వివరించారు. ప్రహరీ గోడలు లేని కారణంగా పాఠశాలల అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయి, అంతే కాకుండా పాఠశాల స్థలాలు ప్రైవేట్ కార్యక్రమాలు కు నిలయమవుతున్నాయని వివరించడం జరిగింది. ఏర్పేడు మండలంలోని ప్రహరీ గోడలు తక్షణమే అవసరమైన 15 పాఠశాలు జాబితా వాటికి సంబంధించిన ఫోటోలు కూడా డి ఇ ఓ అందజేశారు. డి ఇ ఓ సానుకలంగా స్పందించి సర్వ శిక్ష అభియాన్ ఇంజనీరింగ్ విభాగము ద్వారా అంచనాలు వేయించి ప్రతిపాదనలు సిద్ధం చేసి పరిపాలన అనుమతులు కోసం పంపుతామని హామీ ఇచ్చారు. ఈ సవేశములో ఏర్పేడు మండలం ఏం ఇ ఓ 1శ్రీమతి ప్రేమలత మరియు ఏం ఇ ఓ 2 శ్రీ దయాకర్ పాల్గొని డి ఇ ఓ పాఠశాలల వివరాలు తెలియలి.

# సామాజిక సేవలో అలుపెరుగని బాటసారి

## విద్యార్థులకు అండగా డాక్టర్ కోటేశ్వర బాబు

## జర్నలిజంతో పాటు పరోపకారం

## ముగిసిన శీతలపానియాల పంపిణీ



శ్రీకాళహస్తి , పెన్ పవర్ ప్రతినిధి, ఏప్రిల్ 1 : సామాజిక సేవలో అలుపెరుగని బాటసారి, అహర్నిశలు కష్టించే శ్రమజీవి. ఆత్మీయతకు, అభిమానికి, ఆదరణకు నిదర్శనం. జర్నలిజం వృత్తి నిర్వహిస్తూనే పరోపకారిగా ఉంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు. సేవ చేయాలనే తపనతో తన తల్లికి వచ్చే రైల్వే పెన్షన్ తో ఎదుటివారికి కొంత ఖర్చు చేస్తూ ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు ముందుకెళుతున్నారు. ఈ నేపథ్యంలో వేసవి ఎండలతో తల్లడిల్లుతున్న విద్యార్థులకు సాయం చేయాలనే సంకల్పంతో ఓఆర్ ఎస్, బిస్కెట్ ప్యాకెట్ల పంపిణీకి శ్రీకారం చుట్టారు. సుమారు రెండు వేల మందికి ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుని శ్రీకాళహస్తి నియోజకవర్గం నలుమూలలా బుల్లెట్ వేగంతో చుట్టేశారు. లక్ష్యానికి మించి మంగళవారం నాటికి 2,426 మందికి పంపిణీ చేశారు. శ్రీకాళహస్తి మండలంలోని యల్లంపల్లి ఎస్టీ కాలనీ, పాపనపల్లి, బీవీపురం యానాది కాలనీ, బీవీపురం, బీవీపురం అంగన్ వాడీ, మేలచ్చూరు ఎస్టీ కాలనీ, కలవగుంట, వెలంపాడు గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యాపిల్, ఓఆర్ ఎస్, బిస్కెట్లను పంపిణీ చేశారు. తొలి రోజు పట్టణంలోని లోబావి ఎస్టీ కాలనీలో ప్రారంభమైన ఈ కార్యక్రమం రూరల్ మండలంలోని వెలంపాడు గ్రామంలో జరిగిన పంపిణీతో ముగిసింది. ఇలా విద్యార్థుల చదువుతోపాటు వారి సంక్షేమం గురించి ఆలోచిస్తూ అండగా నిలుస్తున్నారు. ఇటీవలనే పదోతరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ చేసిన ఆయన రెండు నియోజకవర్గాలను చుట్టేశారు. తర్వాత వేసవి తాపం నుంచి విద్యార్థులకు రక్షణ కోసం ఓఆర్ ఎస్ ప్యాకెట్లు అందించారు.

# ఎమ్మెల్యే ఆదిమూలం చేతులు మీదుగా రూ.24 లక్షలు సీసీ రోడ్లు ప్రారంభం



బుచ్చి నాయుడు/పెన్ పవర్/ఏప్రిల్ 01 : బుచ్చి నాయుడు కండ్రిగ మండలంలో రూ.24 లక్షలతో నిర్మించిన 3 సీసీ రోడ్లు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతులు మీదుగా మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం బుచ్చి నాయుడు కండ్రిగ మండలం కంపాలెంలో రూ.3 లక్షలు, బి. ఎన్ కండ్రిగ బీసీ కాలనీ లో రూ.11.00 లక్షలు, పద్మావతి పురంలో రూ.10 లక్షలు వెచ్చించి మూడు సీసీ రోడ్లు నిర్మించామన్నారు. వీటన్నింటినీ నేడు ప్రారంభోత్సవం చేయడం తనకు సంతోషంగా ఉందన్నారు. తమ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తుందని, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి తమ ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి మిస్టరీని ఛేదించి న్యాయం చేయాలి




నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, ఏప్రిల్ 1 : పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి మిస్టరీని ఛేధించి న్యాయం చేయాలని నాయుడుపేట డివిజన్ ఫాస్టర్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. నాయుడుపేట పట్టణంలోని ఆర్ముగం నగర్‌లోని గ్రేస్ గాస్పెల్ జీసెస్ ఫౌండేషన్ చర్చి వద్ద మంగళవారం డివిజన్ పరిధిలోని పాస్టర్ల సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మృతిచెందిన పాస్టర్ ప్రవీణ్‌కు సంతాపం వ్యక్తం చేస్తూ ప్రార్ధనలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాస్టర్ల అసోసియేషన్ సంఘ నాయకులు జాన్‌మార్క్ మాట్లాడుతూ ప్రవీణ్ మృతిపట్ల అనేకమంది వ్యంగ్యంగా మాట్లాడుతూ మత విధ్వేషాలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడడాన్ని ఖండిస్తున్నామన్నారు.ప్రవీణ్ మృతిపై ప్రభుత్వంతో పాటు అధికారులు స్పందించి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టి న్యాయం చేయాలని కోరారు.సమాజంలో మత కల్లోల్లాలు సృష్టించే విధంగా చర్యలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని మృతిచెందిన పాస్టర్ కుటుంబ సభ్యులకు, హైందవ,ముస్లీం,క్రిస్టియన్ సంఘాల వారందరు మద్దతు తెలపాలని కోరారు.

# నిద్ర... ఆధ్యాత్మిక ప్రయాణం

## పద్మభూషణ్ పురస్కార గ్రహీత కమలేష్ డి. పటేల్







కన్హ శాంతి వనం పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 1 : నిద్ర... దినచర్యలో మనకు చివరి ఘట్టం. కంటినిండా నిద్రపోయి లేస్తేనే మర్నాడు ఉత్సాహంగా పనులన్నీ చేసుకోగలుగుతాం. నిద్ర లేకపోతే ఆరోగ్యం అస్తవ్యస్తమై పోతుంది. గాలి, నీరు, ఆహారం లాగే నిద్ర కూడా ప్రాణికి తప్పనిసరి. సృష్టిలోని ప్రాణులన్నీ ఏదో ఒకరూపంలో నిద్ర లాంటి విశ్రాంతి దశను అనుభవిస్తాయి. నిద్ర శరీరానికి స్వస్థత చేకూరుస్తుంది. రకరకాల పనుల్లో, ఆలోచనల్లో ఆవిరైపోయిన శక్తినంతా కూడదీసుకోవడానికి తోడ్పడుతుంది. మెదడు ఆ రోజు సేకరించిన సమాచారాన్నంతా వడపోసి అవసరమైన జ్ఞాపకాలను పదిలపరిచి, అనవసరమైన వాటిని తొలగిస్తుంది. మనిషి శారీరక, మానసిక ఆరోగ్యాలకు మంచి నిద్ర చాలా అవసరమని పరిశోధనలు చెబుతున్నాయి. ఎన్నో రోడ్డు ప్రమాదాలకు, ప్రాణాంతక వ్యాధులకు నిద్రరాహిత్యమే కారణం. అయితే ఇంత ముఖ్యమైన నిద్ర అనుపానుల గురించి మాత్రం మనకు తెలిసింది తక్కువే. భౌతిక శక్తియుక్తుల పునరుద్ధరణకు అతీతమైన ఆధ్యాత్మిక మార్పు కూడా నిద్ర వల్ల సంభవిస్తోంది. అది సుప్తచేతనావస్థలో ఉన్న మన మనసును జీవిత అత్యున్నత ప్రయోజనంతో మమేకమయ్యేలా చేస్తుంది. నిద్ర పవిత్రమైంది. పగలు మనల్ని ఆడించే అహం, మేధ నిద్రించే సమయంలో తమ పట్టు కోల్పోతాయి. అప్పుడు ఆత్మ తన పని తాను చేసుకుంటుంది. ఆధ్యాత్మిక చైతన్యం దిశగా ఎదగడానికి అవకాశాన్ని ఉపయోగించుకుంటుంది. నిద్రించే ముందు ప్రార్థనలు చేయడం అందుకే. యూదుల షెమా, ఇస్లాంలో దుఆ, హిందువుల యోగనిద్ర... నిద్రకు ముందు చేసే ఈ చర్యలన్నీ ఆత్మ తనను తాను సిద్ధం చేసు కోడానికి ఉపయోగపడతాయి. నిద్రకు మన అంతఃకరణం మీద ప్రభావం చూపే సామర్థ్యం ఉందనడానికి నిదర్శనాలవి. సాధకులు దైవానికి దగ్గరయ్యేందుకు ఈ విధానాన్ని ఎంచుకోవచ్చు. పడుకునేముందు రోజూ 'స్వామీ... నీ గురించి నాకు తెలియదు. ఎక్కడుంటావో, ఎలా ఉంటావో తెలియదు. దయచేసి నేను నీ ఉనికిని అనుభూతి చెందేందుకు సాయం చెయ్యి' అని ప్రార్థిస్తూ ఉండాలి. వినమ్రంగా మనస్ఫూర్తిగా దైవానికి తమను తాము సమర్పించుకుంటూ చేసే ఈ అభ్యర్థన సుప్తచేతనావస్థ మీద ఎంతో ప్రభావం చూపుతుంది. అవరోధాలన్నీ తొలగి చైతన్యం అంతర్ముఖం అవుతుంది. ఆధ్యాత్మిక ప్రయాణానికి మార్గం సుగమమవుతుంది. పడుకునేముందు ప్రతి ఒక్కరూ ఆరోజు జరిగిన సంఘటనలన్నింటినీ సమీక్షించుకుంటే నిద్ర నిశ్శబ్దంగా మెదడును శుభ్రపరిచే పని చేసుకుపోతుంది. పేరుకుపోయిన అనవసరమైన బరువులను తొలగిస్తుంది. ఆధ్యాత్మిక ప్రగతికి బాటలువేస్తుంది. నిద్రకు ముందు ప్రార్థనే అందుకు సాధనామార్గమవుతుంది. మన బాహ్య ప్రపంచానికి, అంతర్లోకానికి మధ్య వారధి– నిద్ర. ఈ రోజుల్లో చాలామందికి చివరి నిమిషం వరకు మొబైల్ ఫోన్ చూస్తూ నిద్రకు ఉపక్రమించడం అలవాటు, దానివల్ల మంచి నిద్ర పట్టదు. కావాలంటే ఒక వారం రోజులు ఈ ప్రయోగం చేయండి. నిద్రపోవడం అనేది ఒక పవిత్రకార్యంలా బావించి ప్రశాంతమైన మనసుతో పడకగదికి చేరండి. దేవుడి ఒడిలో నిద్రించబోతున్నామని మనస్ఫూర్తిగా ప్రార్థన చేయండి. ఫలితం మీకే తెలుస్తుంది.

– కమలేష్ డి.పటేల్, పద్మ భూషణ్ పురస్కార గ్రహీత.

# మోడీ వారసుడు కోసం... ఆర్ఎస్ఎస్




న్యూఢిల్లీ పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 1 : వరసగా పదిహేనేళ్ళు ప్రధానిగా ఉండడం ద్వారా హ్యాట్రిక్ పీం గా ఉన్న నెహ్రూ రికార్డుని చేరుకుంటారు. అలాగే పదిహేనేళ్ళ కాలం పనిచేసి నెహ్రూ ఇందిరా తరువాత ఎక్కువ కాలం ప్రధానిగా పనిచేసిన మూడవ ప్రధానిగా చరిత్ర సృష్టిస్తారు. జమిలి ఎన్నికలు అని బీజేపీ అంటున్నా అది జరిగేది కాదని అంతా అంటున్నారు దాంతో 2029 దాకా మోడీ ఎలాంటి ఢోకా లేకుండా దేశానికి ప్రధానిగా ఉంటారు అని అంతా నమ్ముతున్నారు. ఇక 2029లో కూడా బీజేపీ మళ్ళీ ఫుల్ మెజారిటీతో గెలిస్తే మోడీ నాలుగోసారి కూడా ప్రధాని అవుతారు అని ఆయన అభిమానులు చెబుతూంటారు. అయితే మోడీ పదవీ కాలం 11 ఏళ్ళే అని ఆయనను తప్పించేందుకు తెర వెనక ప్రయత్నాలు గట్టిగానే జరుగుతున్నాయని శివసేన యూబీటీ సీనియర్ నాయకుడు సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీ వారసుడిని ఆర్ఎస్ఎస్ నిర్ణయిస్తోందని, ఈ మేరకు పెద్ద ఎత్తున కసరత్తు జరుగుతోందని కూడా ఆయన అన్నారు. నాగపూర్ లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని ప్రధాని హోదాలో నరేంద్ర మోడీ మొదటి సారి ఆదివారం సందర్శించిన సంగతి తెలిసిందే. మోడీ 11 ఏళ్ళ పాటు ప్రధానిగా ఉన్నా ఎపుడూ ఆర్ఎస్ఎస్ ఆఫీసుకు వెళ్ళలేదు.

మరి ఆయన ఈ విధంగా రావడం వెనక ఏమి ఉంటుందని అంతా ఒక వైపు చర్చిస్తూంటే సంజయ్ రౌత్ మాత్రం కొత్త విషయాలను వెల్లడించారు. తన పదవీ విరమణ గురించిన ప్లాన్స్ ఆర్ఎస్ఎస్ కి తెలియ చేయడం కోసమే ఆర్ఎస్ఎస్ ఆఫీసుకు మోడీ వచ్చారని ఆయన చెబుతున్నారు. తాను ఎంత కాలం ప్రధానిగా కొనసాగుతానో ఆయన ఆర్ఎస్ఎస్ కి తెలియ చేసి ఉంటారని ఆయన చెబుతున్నారు. అయితే ఆర్ఎస్ఎస్ మాత్రం మోడీకి వారసుడు సిద్ధం కావాల్సిందే అని గట్టిగా భావిస్తోంది అని ఆయన అంటున్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు పదవి విషయంలో మార్పు కోసం ఆర్ఎస్ఎస్ తీవ్రస్థాయిలో ఒత్తిడి తెస్తోంది అని ఆయన అన్నారు. అలాగే కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీకి కూడా రెస్ట్ ఇచ్చి కొత్త నాయకత్వాన్ని తెచ్చి పెట్టాలన్నది ఆర్ఎస్ఎస్ అజెండా అని కూడా సంజయ్ రౌత్ చెబుతున్నారు. పార్టీ నాయకత్వం కాకుండా దేశ నాయకత్వంలో మార్పుని కూడా ఆర్ఎస్ఎస్ కోరుకుంటోంది అని సంజయ్ రౌత్ అంటున్నారు. అందువల్ల ఆర్ఎస్ఎస్ అభీష్టం మేరకే అంతా జరుగుతుంది అని ఆయన చెబుతున్నారు. ప్రధానిగా మోడీ పదవీ కాలం తొందరలోనే ముగియబోతుంది అని ఆయన అంటున్నారు. ప్రస్తుతం ఆర్ఎస్ఎస్ దృష్టి అంతా బీజేపీ కొత్త అధ్యక్షుడు నియామకం మీదనే ఉందని చెబుతున్నారు. ఆ ప్రక్రియ ముగియగానే నరేంద్ర మోడీ వారసుడు కూడా రెడీ అవుతారని అంటున్నారు. మరి సంజయ్ రౌత్ చెప్పినది నిజమా కాదా అంటే అంతా దీని మీదనే చర్చిస్తున్నారు. సంజయ్ రౌత్ పార్టీ బీజేపీకి వ్యతిరేకం కాబట్టి ఆయన అలాగే చెబుతారు అని అనుకున్నా ఆర్ఎస్ఎస్ కి మోడీకి ఉన్న గ్యాప్ ని పూరించుకోవడానికే ఆయన నాగ్ పూర్ టూర్ పెట్టుకున్నారు అన్న చర్చ కూడా ఉంది అంటున్నారు. ఇక మోడీని ఇపుడు ఎందుకు తప్పిస్తారు అన్న చర్చ ఉండనే ఉంది. 2029 దాకా మోడీ నాయకత్వానికి ఎలాంటి ఢోకా లేదని కూడా అంటున్న వారు ఉన్నారు. అయితే ఆర్ఎస్ఎస్ మాటే బీజేపీలో శాసనం కాబట్టి సంఘ్ ఏమి ఆలోచిస్తుంది అన్నది కూడా చూడాలని అంటున్నారు. అద్వానీ అంతటి వారే బీజేపీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకోవాలని సంఘ్ కోరిక మేరకు అలాగే చేశారు అని గతాన్ని గుర్తు చేస్తున్నారు.

# ప్రమాదంలో తిరుమల భద్రత - భక్తుల రక్షణ కోసం కేంద్రం జోక్యం అవసరం

## ప్రధానమంత్రి మోడీ, కేంద్ర హొం మంత్రి అమిత్ షాకి తిరుపతి గురుమూర్తి ఎంపీ లేఖ




తిరుపతి/పెన్ పవర్/ ఏప్రిల్ 01 : తిరుమలలో ఇటీవల భద్రతా లోపాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర హొం మంత్రి అమిత్ షాకి లేఖ రాశారు. ఈ భద్రతా లోపాలు భక్తుల జీవితాలను ప్రమాదంలో పడేయడంతో పాటు, వెంకటేశ్వర స్వామివారి పవిత్ర ఆలయ పవిత్రతను తీవ్రంగా దెబ్బతీశాయని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో నియమింపబడిన తిరుమల తిరుపతి దేవస్థానం ప్రస్తుత పరిపాలణా వ్యవస్థ భద్రతా చర్యలను సమర్థంగా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తెలిపారు. తిరుమలలో భద్రత లోపాల గురించి ఈ లేఖలో వివరిస్తూ భక్తులు, భక్తులు పవిత్రంగా బావించే తిరుమల భద్రత ప్రమాదంలోకి నెట్టబడిందని తెలిపారు. వైకుంఠ ఏకాదశికి ముందు జనవరి 8న తిరుపతిలో జరిగిన విషాదకరమైన తొక్కిసలాటలో ఆరుగురు మరణించారు. యాభై మందికి పైగా భక్తులు గాయపడ్డారని అన్నారు. ఈ విధ్వంసకర సంఘటన జరిగినప్పటికీ, టిటిడి పరిపాలనలో అవసరమైన దిద్దుబాటు చర్యలు తీసుకో వడంలో విఫలమైందని పేర్కొన్నారు. భద్రతా చర్యలు పర్యవేక్షణకు ప్రత్యేక అదికారి లేకపోవడం భద్రత గణనీయంగా పడిపోయిందని తెలిపారు. తిరుమల భద్రతకు బాధ్యత వహించే వ్యవస్థల మధ్య సమన్వయం కొరవడడం సమస్యను మరింత తీవ్రతరం చేసిందని తెలియజేశారు. రెండు రోజుల క్రితం విజిలెన్సు తనికీలలో ఏకంగా మద్యం పట్టుబడటం బెల్టు షాపు నడుపుతున్నారు అని వార్తలు రావడం శోచనీయమని ఎంపీ అన్నారు. అన్నదానం క్యూ లైన్ లో సరైన నియంత్రణ లేక భక్తులు ప్రమాదానికి గురైన సంఘటన ప్రస్తుత భద్రతా అమలులో ఉన్న లోపాలను బయటపెట్టిందన్నారు. జనవరి 20 తారీఖున అలిపిరి చెక్‌పాయింట్ వద్ద భద్రతా వైఫల్యం వలన భక్తులు మాంసాహార పదార్థాలు (ఎగ్ బిర్యానీలు) తిరుమలకు తీసుకువెళ్లి తిన్నారని తెలిపారు. ఇది ఆలయ పవిత్రతను దిగజార్చే చర్యగా భావించాలని పేర్కొన్నారు. మార్చి నెలలో అలిపిరి చెక్‌పాయింట్ ద్వారా నిషేధిత పదార్థాలు (మద్యం, గంజాయి) తీసుకువచ్చి తిరుమలలో వినియోగించిన ఘటనలు నమోదయ్యాయని తెలిపారు. మార్చి చివరి వారంలో అటవీ శాఖ అధికారులు టీటీడీ అనుమతి లేకుండా పాపవినాశనం జలాశయంలో బోటింగ్ నిర్వహించారు. టీటీడీ ఈ ఘటనపై స్పందించాల్సిన అవసరాన్ని నిర్లక్ష్యం చేయడం, భద్రతా విభాగాల మధ్య సమన్వయం లోపించిందని స్పష్టంగా తెలియజేస్తోందని తెలిపారు. నిన్నటికి నిన్న మానసిక స్థిరత లేని వ్యక్తి తన ద్విచక్ర వాహనంతో ఎలాంటి తనిఖీ లేకుండా అలిపిరి చెక్ పాయింట్‌ను దాటి తిరుమల ఘాట్ రోడ్డులో ప్రయాణించి తిరుమలకు చేరుకున్న ఘటన తీవ్ర భద్రతా లోపాన్ని సూచిస్తుందని ఈ లేఖలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, తిరుమల భక్తుల రక్షణ, భద్రత కోసం అత్యవసరంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, తిరుమల భద్రతను పటిష్టపరిచేందుకు కేంద్ర ప్రభుత్వ జోక్యం అవసరమని ఎంపీ మద్దిల గురుమూర్తి పేర్కొన్నారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఈ పవిత్ర క్షేత్రం భద్రతా పరంగా మరింత బలమైన ప్రణాళికలు అవసరమని, భక్తుల రక్షణకు కేంద్రం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రధాని మంత్రి నరేంద్ర మోడీని, హొం మంత్రి అమిత్ షాని కోరారు.

# ప్రాజెక్టుల భూసేకరణ పనులు, రీసర్వే ప్రక్రియ వేగవంతం చేయాలి

(3వ పేజీ తరువాయి) ప్రతిపాదనలపైన వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేసి నియమ నిబంధనల మేరకు నివేదికలను సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు మరియు తహసీల్దార్లు కలెక్టర్ కార్యాలయనికి అందజేయాలని ఆదేశించారు. అలాగే భూసేకరణ పనుల మీద సమీక్షలో భాగంగా ముఖ్యంగా 544డి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, ఏమైనా సమస్యలు ఉన్నచో భారత జాతీయ రహదారుల అథారిటీ వారు సంబంధిత తహసీల్దార్ లతో మరియు రెవెన్యూ డివిజన్ అధికారులతో సమన్వయ సహకారం చేసుకుంటూ వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రెవెన్యూ డివిజన్ అధికారులు వారి డివిజన్లో ఉన్న పెండింగ్ పనుల మీద రోజువారి సమీక్ష జరిపి పురోగతి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, శ్రీనివాస్, తహసీల్దార్‌లు, భారత జాతీయ రహదారుల అథారిటీ ప్రాజెక్టు డైరెక్టర్ తరుణ్ కుమార్, కలెక్టరేట్ భూ విభాగపు సూపరింటెండెంట్ రియజుద్దీన్, మండల సర్వేయర్లు, రీ సర్వే ఉప తహసీల్దార్‌లు, అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి



వీకోట/పెన్ పవర్ /ఏప్రిల్ 1 : వీకోట– పలమనేరు జాతీయ రహదారిలో మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు దుర్మరణం చెందాడు. పాకాల గుట్ట కింద ఇండ్లకు చెందిన లేట్ చిన్నబ్బ కుమారుడు గురుమూర్తి రామకుప్పం మండలం కంచి దాసనపల్లి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడు గ పనిచేస్తున్నాడు. ఉగాది, రంజాన్ పండు గలకు సెలవు రావడంతో స్వగ్రామానికి వెళ్ళాడు. మంగళవారం ఉదయం పాఠశాల విధులకు హాజరయ్యేందుకు గాను ద్విచక్ర వాహన పై వస్తుండగా వి కోట మండల పరిధిలోని రాఘవపల్లి వద్ద ప్రమాదానికి గురయ్యాడు. స్థానికులు గుర్తించి చికిత్స నిమిత్తం వీకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. సహచర ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యుల రోదనతో ఆసుపత్రి ప్రాంగణం మార్మోగింది. మండలంలోని ఉపాధ్యాయులు గురుమూర్తి మృతిపట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

# ఘనంగా వైసిపి జిల్లా కార్యదర్శి కామిరెడ్డి రాజారెడ్డి జన్మదిన వేడుకలు




నాయుడుపేట, పెన్ పవర్, ప్రతినిధి,ఏప్రిల్ 1 : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి రాజారెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం నాయుడు పేట పట్టణంలోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి.సందర్భంగా రాజారెడ్డికి పలువురు నాయకులు శాలువాలు కప్పి,పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా టిడిపి నేత వేనాటి సతీష్ రెడ్డి,నాయుడుపేట మాజీ ఏఎంసి చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్ లు దారా రవి,కావేరి పాకం అశోక్ కుమార్,మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు చదలవాడ కుమార్, కాలగంధ సునీల్, వైసిపి నాయకులు లింగారెడ్డి భాను ప్రకాష్ రెడ్డి,బైనా మల్లికార్జున్ రెడ్డి,పేట చంద్రారెడ్డి, తంబిరెడ్డి సురేష్ రెడ్డి,విక్రమ్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ జలదంకి విజయబాబు రెడ్డి,విక్రమ్ జూనియర్ కళాశాల డైరెక్టర్ సుబ్బారెడ్డి,నవోదయ హై స్కూల్ కరస్పాండెంట్ పద్మనాభరెడ్డి,విజన్ హై స్కూల్ కరస్పాండెంట్ సురేష్ రెడ్డి,శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గంధవల్లి సిద్దయ్య,పలువురు నాయకులు కామిరెడ్డి రాజారెడ్డికి శాలువాలు కప్పి,పూలమాలలు వేసి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో,ఆనందంగా జీవించాలని వారు ఆకాంక్షించారు.

# మేనకూరులో పెన్షన్లు పంపిణీ చేసిన టిడిపి నేత కట్టా వెంకటరమణారెడ్డి



నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, ఏప్రిల్ 1 : నాయుడుపేట మండలంలోని మేనకూరు పంచాయతీలోని ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో మంగళవారం తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకటరమణారెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కట్టా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వృద్ధులు,వితంతువులు, వికలాంగులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ ప్రతి నెల ఒకటవ తేదీన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తున్నారని తెలియజేశారు.అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తన తండ్రి మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ప్రోత్సాహంతో, కూటమి నాయకుల సహకారంతో, తొలి మహిళ ఎమ్మెల్యేగా డాక్టర్ నెలవల విజయ శ్రీ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మేనకూరు సర్పంచ్ సురేష్,మాజీ ఎంపీటీసీ సభ్యులు స్వామి దాస్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంను కలిసిన కె.వి.బి పురం టీడీపీ నేతలు



శ్రీకాళహస్తి, పెన్ పవర్ ప్రతినిధి ఏప్రిల్ 1 : ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుని కె.వి.బి పురం మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు రాష్ట్ర బి.సి సెల్ ప్రధాన కార్యదర్శి మునస్వామి యాదవ్ సర్పంచ్ దొరబాబు నాయుడు విజయవాడ ఎయిర్పోర్ట్‌లో మర్యాద పూర్వకంగా కలిసారు. అనంతరం మండలంలోని కొన్ని సమస్యలను పరిష్కరించాలని అలాగే గత ప్రభుత్వంలో టీడీపీ నాయకులపై మరియు కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని పార్టీ కోసం కష్టపడిన వ్యక్తులను గుర్తించి నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు ముఖ్యమంత్రి గారు సానుకూలంగా స్పందించి పార్టీకి సంబంధించి కమిటీ సర్వే చేస్తుందని పార్టీ కోసం కష్టపడిన వారికి కచ్చితంగా న్యాయం చేస్తామని అన్ని సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

## ఎడిటర్ వ్యూ

# ప్రజాస్వామ్యం వద్దు... రాచరికమే ముద్దు

ఒకప్పుడు ప్రపంచంలో ఏకైక హిందూ రాజ్యంగా ఉండిన నేపాల్‌లో ఇప్పుడు రాచరిక వ్యవస్థను పునరుద్ధరించాలన్న డిమాండ్ అంతకంతకూ పెరుగుతోంది. రాచరికాన్ని పునరుద్ధరించాలని, తమ రాజు జ్ఞానేంద్ర షా తిరిగి రావాలని కోరుతూ నేపాల్ ప్రజలు కొన్నిరోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. రాజధాని ఖఠ్మాండూ వీధుల్లో వేలాది మంది రోడ్లపైకి వస్తున్నారు. కొన్నేళ్లుగా దేశంలో కొనసాగుతున్న రాజకీయ అస్థిర పరిస్థితులతో విసిగిపోయామని, తమకు మిగిలివున్న ఆప్షన్ 'రాజు తిరిగి రావడమే..' అని ఆందోళనకారులు నినదిస్తున్నారు. నేపాల్‌లో దాదాపు రెండున్నర శతాబ్దాల పాటు కొనసాగిన రాచరిక పాలన 2008లో అంతమై.. ప్రజాస్వామ్య పాలన మొదలైంది. అనంతరం కాలంలో రాజకీయ అస్థిరత కారణంగా అనేక ప్రభుత్వాలు మారాయి. రాజు జ్ఞానేంద్ర దిగిపోయిన తర్వాత ప్రజలు 17 ఏళ్లలో 13 ప్రభుత్వాలను చూశారు. సంస్కరణలను అమలు చేయడానికి లేదా స్పష్టమైన దార్శనికత చూపేందుకు ఏ ప్రభుత్వం కూడా పదవీ కాలం చివరి వరకు కొనసాగలేదు. అవినీతి కుంభకోణాలు ఎక్కువయ్యాయి.రెండు శతాబ్దాలకు పైగా నేపాల్‌ను షా వంశీకులే పాలించారు. అయితే మాజీ మావోయిస్టు తిరుగుబాటుదారులతో కుదిరిన ఒ ప్పందం ఫలితంగా 2008లో నేపాల్‌ను హిందూ రాజ్యంనుంచి లౌకిక సమాఖ్య గణతంత్ర రాజ్యంగా మారుస్తూ ప్రత్యేకంగా ఎన్నికైన జాతీయ అసెంబ్లీ 239 ఏళ్ల రాజరిక వ్యవస్థను రద్దు చేసింది. 1996నుంచి 2006 మధ్య కాలంలో మావోయిస్టుల తిరుగుబాటు కారణంగా 17 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు.రాజ్యాంగ వ్యవస్థ అయితే రద్దయింది కానీ అప్పటినుంచి నేపాల్‌లో రాజకీయ అనిశ్చితి కొనసాగుతూనే ఉంది. బలహీన సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పాటు కావడం, కొన్ని నెలల్లోనే కూలిపోవడం పరిపాటిగా మారిపోయింది. 2008నుంచి ఇప్పటివరకు 13 ప్రభుత్వాలు మారాయి. అయినా రాజకీయ స్థిరత్వం ఏర్పడలేదు. మరోవైపు నేతల్లో రాజకీయ అవినీతి పెచ్చుమీరింది. దీంతో దేశ ప్రజలలో ఇప్పటి ప్రభుత్వాలపై ఆగ్రహం పెల్లుబుకుతోంది. ఫిబ్రవరి19న ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా చిట్టచివరి రాజు జ్ఞానేంద్ర షా ప్రజలనుంచి మద్దతు కోరడం ఉద్యమాన్ని తీవ్రతరం చేసింది.దీని తర్వాత దేశంలో ఆందోళనలు హిం సాత్మకంగా మారాయి. తాజాగా శుక్రవారం జరిగిన హింసలో ఒక జర్నలిస్టు సహా ఇద్దరు మరణించగా పలువురు గాయపడ్డారు. ఆందోళనకారు లు దుకాణాలను దోచుకోవడంతో పాటు పలు వాహనాలకు నిప్పుపెట్టా రు. ఈ హింసాయుత ఘటనలకు జ్ఞానేంద్ర షానే కారణమని ఆరోపిస్తూ ప్రభుత్వం ఆయనను అరెస్టు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధాని కేపీ ఓలి అత్యవసర మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షించారు. ఖాట్మండులో చోటు చేసుకుంటున్న హింసాయు త ఘటనల కారణంగా త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేశారు కూడా.నేపాలీ ప్రజలు తిరిగి రాజరిక వ్యవస్థను కోరుకోవడం వెనుక అనేక కారణాలున్నాయని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. 2001లో నేపాల్ రాజకుటుంబానికి చెందిన రాజు బీరేంద్ర, రాణి ఐశ్వర్య, ఆ కుటుంబానికి చెందిన మరో ఎనిమిది మంది దారుణంగా మూకుమ్మడి హత్యకు గురి కావడం ఆ దేశ చరిత్రలో పెద్ద మలుపు. యువరాజు దీపేంద్ర తాను కోరుకున్న యువతిని వివాహమాడడానికి కుటుంబం వ్యతిరేకత కాణంగా ఆగ్రహంతో అందరినీ చంపేసి తానూ ఆత్మహత్య చేసుకున్నారు. దాంతో జ్ఞానేంద్ర షా నేపాల్‌కు రాజయ్యారు. అయితే నేరుగా ప్రభుత్వంపై కంట్రో ల్ సాధించడం కోసం 2005లో పార్లమెంటును రద్దు చేసి ఎమర్జెన్సీ విధించడమే ఆయన అధికారచ్యుతికి దారి తీసింది.రాజరిక పాలనను ముగింపు పలకాలంటూ 2006 ఏప్రిల్‌లో ఏడు పార్టీల నేతృత్వంలో 'జన ఆందోళన' పేరుతో పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు చెలరేగాయి. దీంతో ఒత్తిడికి తలొగ్గిన జ్ఞానేంద్ర పార్లమెంటును పునరుద్ధరించారు. 2008లో పుష్పకుమార్ దహల్ ప్రచండ నేతృత్వంలోని మాజీ మావోయిస్టు తిరుగుబాటుదారుల ఆధిక్యత ఉన్న కొత్తగా ఎన్నికైన రాజ్యాంగ అసెంబ్లీ రాచరి క వ్యవస్థ రద్దుకు అనుకూలంగా ఓటు వేయడంతో నేపాల్ ఫెడరల్ ప్రజాస్వామ్య రిపబ్లిక్‌గా ఏర్పడింది. రాజరిక వ్యవస్థలో నేపాల్ ప్రజలు వాస్తవా నికి సుఖ సంతోషాలతోనే ఉండేవారని చెప్పాలి.పాలకులు భారత ప్రభుత్వంతో అత్యంత సన్నిహిత సంబంధాలను కలిగి ఉండేవారు. అయితే మా వోయిస్టులు తిరుగుబాటు చేయడం మొదలైనప్పటినుంచీ దేశం పేదరికంలోకి జారుకుంది. అప్పటివరకు పర్యాటకులకు స్వర్గధామంగా ఉండిన నేపాల్ క్రమంగా ఆర్థిక సంక్షోభంలోకి జారుకుంది. పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వాలు ఇచ్చిన హామీలేవీ నెరవేరకపోవడంతో తిరిగి రాజరిక వ్యవస్థ రావాలన్న డిమాండ్ బలపడుతూ వచ్చింది. అదే ప్రస్తుత అశాంతికి దారితీసింది. జ్ఞానేంద్రకు పెరుగుతున్నమద్దతు తిరిగి రాచరిక వ్యవస్థ ఏర్పాటుకు దారి తీస్తుందా అన్న ప్రశ్నకు మాత్రం సరైన సమాధానం లేదు.

## పేదరికం నిర్మూలన దిశగా మంత్రి లోకేశ్ అడుగులు...

**పెన్ పవర్ డెస్క్:**నారా లోకేశ్ హామీ మేరకు మంగళగిరి పేద ప్రజల కల నెరవేరబోతోంది. సార్వత్రిక ఎన్నికల్లో ప్రచార సమయంలో నారా లోకేశ్ తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి శాశ్వత హక్కు కల్పిస్తూ పట్టాలు అందజేసి, మంగళగిరి పేద ప్రజల దశాబ్దాల కల నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 91,413 ఓట్ల భారీ మెజారిటీతో మంగళగిరి ప్రజలు ఆయనను గెలిపించారు. గెలిచిన మొదటి రోజు నుంచే లోకేశ్ ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే దశగా కార్యాచరణ మొదలుపెట్టారు. ఎన్నికల ముందు ఆయన ఇచ్చిన హామీల్లో ప్రధానమైంది ఇళ్ల పట్టాల సమస్య. ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్నారు. వారంతా తాము నివసిస్తున్న భూమిని, రెక్కల కష్టంతో నిర్మించుకున్న గూడుని క్రమబద్ధీకరించాలని ఏళ్లుగా డిమాండ్ చేస్తూనే ఉన్నారు. మంగళగిరి శాసనసభ్యుడిగా నారా లోకేశ్ పేదల పట్ల తనకు ఉన్న చిత్తశుద్ధిని కార్యాచరణలో పెట్టారు. గత పది నెలల్లో ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న ప్రజల వివరాల సేకరణ దగ్గర నుంచి వివిధ శాఖలతో సమన్వయం, పేద ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులే ఇళ్లకు వెళ్లి దరఖాస్తులు నింపడం వరకూ అన్నీ దశలను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. అత్యంత క్లిష్టమైన అటవీ భూములు, రైల్వే భూముల సమస్యను కూడా పట్టుదలగా తీసుకొని పరిష్కారం వైపు అడుగులు వేస్తున్నారు. మొదటి దశలో 3 వేల ఇళ్ల పట్టాల పంపిణీకి రంగం సిద్ధం చేశారు. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారి భూమిని, వారు నిర్మించుకున్న ఇంటిని క్రమబద్ధీకరిస్తూ శాశ్వత హక్కు కల్పిస్తూ ఇంటి పట్టాలు అందజేయనున్నారు. ఏప్రిల్ 3న మొదటి పట్టాను ఉండవల్లి గ్రామంలో నారా లోకేశ్ అందజేయనున్నారు. ఆయన స్వయంగా లబ్ధిదారుల నివాసానికి వెళ్లి పట్టా అందజేసి మన ఇల్లు-మన లోకేశ్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఏప్రిల్ 4 నుంచి మంగళగిరి డాన్ బాస్కో స్కూల్ ను అనుకొని ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేస్తున్న వేదికపై లబ్ధిదారులకు లోకేశ్ ఇళ్ల పట్టాలు అందజేయనున్నారు. ఏప్రిల్ 4న యర్రబాలెం, నీరుకొండ, కాజా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇవ్వనున్నారు. ఏప్రిల్ 7న పెనుమాక, ఉండవల్లి, ఇప్పటం, కొలనుకొండ, పద్మశాలి బజార్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తారు. ఏప్రిల్ 8న రత్నాల చెరువు, మహానాడు-2కు చెందిన లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వనున్నారు.

ఏప్రిల్ 11న సీతానగరం, సలాం సెంటర్, డ్రైవర్స్ కాలనీకు చెందిన లబ్ధిదారులకు, ఏప్రిల్ 12న మహానాడు-1, ఉండవల్లి సెంటర్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు లోకేశ్ పట్టాలు అందజేయనున్నారు. మొత్తంగా మూడువేలకు పైగా పట్టాల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల ముఖ్యనేతలు, నారా లోకేశ్ భారీ విజయానికి కృషి చేసిన ఆయా గ్రామాల, వార్డుల ముఖ్య నాయకులు పాల్గొననున్నారు.

## మహాత్మా గాంధీ మునిమనవడికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

- 2 పేజి తరువాయి

ఆశ్రమం రూపురేఖలు మారిపోతాయని, ఆశ్రమ విశిష్టత దెబ్బతింటుందని తుషార్ గాంధీ ఆరోపించారు. అయితే, కోర్టు ఆయన వాదనలను తోసిపుచ్చింది. తుషార్ గాంధీ పిటిషన్ పై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం... పిటిషనర్ ఆందోళనలను పరిగణనలోకి తీసుకున్నప్పటికీ, ప్రాజెక్టును నిలిపివేయడానికి తగిన కారణాలు లేవని అభిప్రాయపడింది. "ప్రస్తుత పరిస్థితుల్లో జోక్యం చేసుకోవడానికి మాకు ఎటువంటి సహేతుకత కనిపించడం లేదు" అని పేర్కొంది.గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గల సబర్మతి ఆశ్రమాన్ని రూ.1200 కోట్లతో అభివృద్ధి చేయాలనే ప్రభుత్వ ప్రతిపాదనను గుజరాత్ హైకోర్టు గతంలో సమర్థించింది. దీనిని వ్యతిరేకిస్తూ తుషార్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

"మీరు మీ భావోద్వేగాలను ఈ అంశంతో ముడిపెట్టకూడదు. మనం ముందుకు సాగుతున్నాము, దేశం కూడా అభివృద్ధి చెందుతోంది. ఇలాంటి విషయాలను వేరే కోణంలో చూడాలి" అని కోర్టు తుషార్ గాంధీకి సూచించింది. అన్ని అంశాలను పరిశీలించిన తర్వాతే తాము ఈ నిర్ణయానికి వచ్చామని, ఇందులో అభ్యంతరం చెప్పడానికి ఏమీ లేదని కోర్టు స్పష్టం చేసింది.

# ఏటీఎం కార్డు సైజులో రేషన్ కార్డులు...

- 2 పేజి తరువాయి

కుటుంబ సభ్యుల జోడింపు, తొలగింపు, స్ప్లిట్ కార్డులకు ఆప్షన్లు ఉంటాయని మంత్రి నాదెండ్ల వివరించారు. క్యూఆర్ కోడ్, ఇతర సెక్యూరిటీ ఫీచర్లతో ఈ కొత్త తరహా రేషన్ కార్డులు రూపొందిస్తున్నట్టు వెల్లడించారు. ఈ-కేవైసీ పూర్తయ్యాక ఎంతమందికి కార్డులు ఇవ్వాలో స్పష్టత వస్తుందని అన్నారు.

**నేటి నుంచి దీపం-2 రెండో విడత సిలిండర్ బుకింగ్**

దీపం-2 పథకంలో ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. నేటి నుంచి దీపం-2 రెండో విడత గ్యాస్ సిలిండర్ బుకింగ్ ప్రారంభమైందని తెలిపారు. కొత్తగా 2 లక్షల మంది గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నారని గ్యాస్ కంపెనీలు చెప్పాయని వివరించారు.

**జూన్ నుంచి మధ్యాహ్న భోజన పథకానికి సన్న బియ్యం**

జూన్ నుంచి మధ్యాహ్న భోజన పథకానికి సన్న బియ్యం సరఫరా చేస్తామని తెలిపారు. ఎండీయూల కొనుగోలు పెద్ద కుంభకోణమని, దీనిపై విచారణ జరుగుతోందని చెప్పారు. ఖరీఫ్ లో 35.93 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని మంత్రి నాదెండ్ల వెల్లడించారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని చెప్పారు. వాట్సాప్ ద్వారా కూడా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ నిర్వహించేలా వెసులుబాటు కల్పించామని అన్నారు. మొత్తం 16 వేల మంది రైతులు వాట్సాప్ ద్వారా ధాన్యం అమ్మకం సదుపాయాన్ని వినియోగించుకున్నారని మంత్రి వెల్లడించారు.

**ఏపీ పోర్టుల ద్వారా తెలంగాణ బియ్యం ఎగుమతులు**

ఏపీ పోర్టుల ద్వారా తెలంగాణ లక్షన్నర టన్నుల బియ్యం ఎగుమతి చేసిందని మంత్రి నాదెండ్ల తెలిపారు. తెలంగాణ ఎగుమతులకు కేంద్రం అనుమతి మంజూరు చేసిందని తెలిపారు.

# ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ కు సుప్రీంకోర్టు నోటీసులు

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ సీఐడీ చీఫ్ సంజయ్ కుమార్ కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇంతకు ముందు అగ్నిమాపక విభాగంలో డీజీగా పనిచేసిన సమయంలో ఆయన అవినీతికి పాల్పడ్డారంటూ కూటమి ప్రభుత్వంలో కేసు నమోదు అయింది. ఈ కేసులో సంజయ్ కు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. హైకోర్టు బెయిల్ మంజూరు చేయడాన్ని ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్ ను జస్టిస్ అమానుతుల్లా, జస్టిస్ పీకే మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈరోజు విచారించింది. వాదనల సందర్భంగా సంజయ్ బెయిల్ రద్దు చేయాలని ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టును కోరారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ కు కౌంటర్ దాఖలు చేయాలని సంజయ్ కు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. నాలుగు వారాల్లోగా సమాధానం చెప్పాలని ఆదేశించింది. తదుపరి విచారణను నెలాఖరుకు వాయిదా వేసింది.

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఫైర్ డీజీగా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో సంజయ్ అవినీతికి పాల్పడ్డారంటూ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ ప్రభుత్వానికి నివేదిక అందించింది. ఈ నివేదిక ఆధారంగా సంజయ్ పై కూటమి ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. ఆ తర్వాత నివేదికను ఏసీబీకి పంపించింది. ప్రాథమిక సాక్ష్యాధారాలతో సంజయ్ పై ఏసీబీ కేసు నమోదు చేసింది.

# గుజరాత్ లో విషాదం... బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు... 18 మంది మృతి

- 2 పేజి తరువాయి

పూర్తిగా ధ్వంసమైంది.సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. పేలుడు జరిగిన సమయంలో కర్మాగారంలో 30 మందికి పైగా కార్మికులు పనిచేస్తున్నట్లు తెలుస్తోంది.ఈ ఘటనపై గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల పరిహారం ప్రకటించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

"దీసాలోని బాణసంచా కర్మాగారంలో జరిగిన ప్రమాదం నన్ను తీవ్రంగా కలచివేసింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని ముఖ్యమంత్రి అన్నారు.

పేలుడుకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. అయితే, బాణసంచా నిల్వ చేసిన గిడ్డంగిలో బాయిలర్ పేలడం వల్ల ప్రమాదం జరిగి ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈ ఘటనపై పలువురు రాజకీయ నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ప్రభుత్వం ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

# అవసరం లేకపోయినా స్కానింగ్ లు, ఎక్స్ రేలు... డాక్టర్ల తీరుపై ఏపీ వైద్య మంత్రి సత్యకుమార్ అసంతృప్తి

- 2 పేజి తరువాయి

మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రోగులను వైద్యులు మానవతా దృష్టితో చూడాలని అన్నారు. అవసరం లేకపోయినా స్కానింగ్ లు, ఎక్స్ రేలు రాస్తున్నారని విమర్శించారు. సాధారణ ప్రసవాలు చేయకుండా సిజేరియన్ లు చేస్తున్నారని అన్నారు. ప్రజలు కూడా అలాగే ఉన్నారని... ఎక్కువ టెస్టులు రాస్తేనే వైద్యులు బాగా చేశారనే అపోహలో ఉంటున్నారని చెప్పారు. ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య మంత్రి చెప్పారు. రోగులను వైద్యులు

చిరునవ్వుతో పలకరించాలని అన్నారు. ఎన్టీఆర్ యూనివర్సిటీలో ఏపీ మెడికల్ కౌన్సిల్ నూతన సభ్యుల ప్రమాణస్వీకారం ఈరోజు జరిగింది. ఈ కార్యక్రమానికి సత్యకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైవ్యాఖ్యలు చేశారు.

# నిడదవోలులో జనసేన వర్సెస్ వైసీపీ... తీవ్ర ఉత్కంఠ!

**పెన్ పవర్ డెస్క్:**ఇప్పటికే పలు మున్సిపాలిటీలు వైసీపీ చేజారాయి. తాజాగా నిడదవోలు మున్సిపాలిటీ ఛైర్మన్ అంశం పొలిటికల్ హీట్ పెంచుతోంది. నిడదవోలు మున్సిపాలిటీ ఛైర్మన్ పీఠాన్ని దక్కించుకోవడానికి జనసేన, వైసీపీలు తీవ్రంగా పోటీ పడుతున్నాయి.

2021లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నిడదవోలులోని మొత్తం 28 వార్డులకు గాను 27 చోట్ల వైసీపీ గెలుపొందింది. ఒక చోట టీడీపీ గెలిచింది. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఛైర్మన్, వైస్ ఛైర్మన్ సహా ఏడుగురు కౌన్సిలర్లు జనసేనలో చేరారు. తాగాజా మరో ఇద్దరు కౌన్సిలర్లు కూడా జనసేనతో కలిశారు.

దీంతో, టీడీపీతో కలిసి జనసేన బలం 12కు పెరిగింది. వైసీపీ బలం 16కు తగ్గింది. జనసేనకు 12 మంది కౌన్సిలర్లతో పాటు ఎక్స్ అఫీషియో సభ్యులుగా రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి, నిడదవోలు ఎమ్మెల్యే, ఏపీ మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ సోము వీర్రాజుకు ఓటు వేసే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఛైర్మన్ పదవికి జనసేన, వైసీపీ మధ్య తీవ్ర పోటీ నెలకొంది.

# పోలీసు విచారణకు కాకాణి డుమ్మా...

- 2 పేజి తరువాయి

రెండుసార్లు పోలీసులు నోటీసులు ఇచ్చారు. సోమవారంనాడు నెల్లూరు డీఎస్పీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలంటూ ఆదివారం ఇచ్చిన నోటీసుల్లో పేర్కొన్నారు. నిన్న విచారణకు హాజరు కాకపోవడంతో మరోసారి నోటీసులు ఇచ్చారు. ఈరోజు విచారణకు హాజరు కావాలంటూ నోటీసుల్లో పేర్కొన్నారు. నోటీసులు ఇవ్వడానికి వెళ్లిన రెండు సార్లు కాకాణి పోలీసులకు కనిపించకపోవడం గమనార్హం. మరోవైపు ఈరోజు విచారణకు కూడా కాకాణి డుమ్మా కొట్టారు. అయితే, విచారణాధికారులకు సమాచారం పంపించారు. రేపు నెల్లూరులో కుటుంబ శుభకార్యం ఉందని... ఆ కార్యక్రమంలో పాల్గొంటానని కాకాణి తెలిపారు. ఎల్లుండి (గురువారం) నుంచి తాను అందుబాటులో ఉంటానని పోలీసులకు సమాచారం అందించారు. ఈ క్రమంలో, కాకాణికి మరోసారి నోటీసులు అందించేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు.

## యూపీలోని కొన్ని పాఠశాలల్లో తెలుగు, తమిళం బోధిస్తున్నాం

**పెన్ పవర్ డెస్క్:**ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కొన్ని పాఠశాలల్లో తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, బెంగాలీ, మరాఠీ తదితర భాషలను బోధిస్తున్నామని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. జాతీయ విద్యా విధానంలో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు, కేంద్ర ప్రభుత్వం మధ్య కొన్ని రోజులుగా తీవ్ర వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో యోగి ఆదిత్యనాథ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఒక వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని పాఠశాలల్లో దేశంలోని ఇతర ప్రాంతీయ భాషలను బోధిస్తున్నామని తెలిపారు. ఇతర రాష్ట్రాల భాషలను బోధిస్తే కొత్త ఉపాధి అవకాశాలు, ఉద్యోగాలు సృష్టించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌పై విమర్శలు గుప్పిస్తూ, స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాల కోసం త్రిభాషా సూత్రంపై వివాదం రాజేస్తున్నారని ఆరోపించారు. ఇది యువత ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తుందని ఆయన హెచ్చరించారు.యోగి ఆదిత్యనాథ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత కార్తి చిదంబరం 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఉత్తరప్రదేశ్‌లో తమిళంలో పాఠాలు చెప్పడానికి ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నారనే వివరాలను రాష్ట్ర ప్రభుత్వం తెలియజేయగలదా? అని ప్రశ్నించారు. అలాగే, తమిళ భాషను నేర్చుకోవడానికి ఎంతమంది విద్యార్థులు నమోదు చేసుకున్నారో కూడా చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## వల్లభనేని వంశీకి మరోసారి రిమాండ్ పొడిగింపు

- 2 పేజి తరువాయి

ఓ భూ వివాదంలో పోలీసులు వంశీపై కేసు నమోదు చేయడం తెలిసిందే. తన భూమిని దౌర్జన్యంగా స్వాధీనం చేసుకున్నారంటూ శ్రీధర్ రెడ్డి అనే వ్యక్తి ఫిర్యాదు చేయడంతో ఈ కేసు నమోదు చేశారు. ఈ కేసులో వంశీని ఇప్పటికే పోలీసులు ఒక రోజు కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించారు.

వల్లభనేని వంశీ అటు గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసు, టీడీపీ ఆఫీసులో పనిచేసే సత్యవర్ధన్ అనే కంప్యూటర్ ఆపరేటర్ ను కిడ్నాప్ చేసిన బెదిరించిన కేసులోనూ నిందితుడిగా ఉన్నారు.

## ఆర్ఆర్ఆర్ కస్టోడియల్ టార్చర్ కేసు... సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

- 2 పేజి తరువాయి

రక్షణ రద్దు అవుతుందని హెచ్చరించింది. తదుపరి విచారణను ఈ నెల 15కి వాయిదా వేసింది.విచారణ సందర్భంగా ప్రభుత్వం తరపు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపిస్తూ... డాక్టర్ ప్రభావతి విచారణకు ఎలా సహకరించడం లేదో సాక్ష్యాలతో సహా కోర్టు ముందు ఉంచారు. ఈ క్రమంలో జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ కె.విశ్వనాథమ్ ల ధర్మాసనం పద్మావతికి కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆర్ఆర్ఆర్ కస్టోడియల్ కేసులో ముందస్తు బెయిల్ కోసం ఏపీ హైకోర్టులో పద్మావతి పిటిషన్ ను దాఖలు చేశారు. అయితే ఆమె విన్నపాన్ని హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో, ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో ఆమెకు సుప్రీంకోర్టు మధ్యంతర రక్షణ కల్పిస్తూ... విచారణకు హాజరుకావాలని సూచించింది. అయితే ఆమె విచారణకు హాజరుకావడం లేదని... ఆమెకు గతంలో ఇచ్చిన మధ్యంతర రక్షణను తొలగించాలని ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ ను విచారించిన సుప్రీంకోర్టు విచారణకు తప్పకుండా హాజరుకావాలని ఆదేశించింది. విచారణకు హాజరుకాకపోతే మధ్యంతర రక్షణను తొలగిస్తామని హెచ్చరించింది.

## చంద్రబాబు, నితీశ్ కుమార్‌కు రాజాసింగ్ విజ్ఞప్తి

- 2 పేజి తరువాయి

వక్ఫ్ బోర్డుకు భూములు ఇవ్వాలనే నిర్ణయాన్ని కేంద్రం తెచ్చిన బిల్లు ద్వారా ఆపవచ్చని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఒక మంచి నిర్ణయం తీసుకున్నారని అన్నారు.

**ముఖ్యమంత్రికి రాజాసింగ్ లేఖ**

శ్రీరామ నవమి సందర్భంగా శోభాయాత్రకు ఎలాంటి అడ్డంకులు లేకుండా అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ రాశారు. ఈ నెల 6వ తేదీన ఆకాశ్‌పురి హనుమాన్ దేవాలయం నుంచి సుల్తాన్ బజార్ వరకు ఈ శోభాయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు.

2010 నుంచి తన ఆధ్వర్యంలో శోభాయాత్ర జరుగుతోందని ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ పదిహేనేళ్లలో ఏ సంవత్సరం కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని గుర్తు చేశారు. ఈ శోభాయాత్రలో లక్షలాది మంది రామభక్తులు భక్తితో పాల్గొంటుంటారని, క్రమశిక్షణతో ఉంటారని తెలిపారు. ఈ శోభా యాత్రకు అనుమతి ఇవ్వాలని కోరారు.

## హెచ్‌సీఏ, సన్‌రైజర్స్ వివాదం... సీఎం ఆదేశాలతో విచారణ షురూ

**పెన్ పవర్ డెస్క్:**ఉచిత పాస్‌ల కోసం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) తమను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తోందని, అధ్యక్షుడు జగన్మోహనరావు పలుమార్లు బెదిరించారని సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) ఆరోపించిన విషయం తెలిసిందే. ఇలాగైతే తాము హైదరాబాద్ వదిలి వెళ్లిపోతామని సన్‌రైజర్స్ హెచ్చరించింది కూడా.

సన్‌రైజర్స్ ఆరోపణల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించారు. సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు విజిలెన్స్ అధికారులు ఈ వివాదంలో నిజనిజాలు రాబట్టేందుకు ఈరోజు ఉప్పల్ స్టేడియానికి వెళ్లారు. విజిలెన్స్ చీఫ్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో విచారణ కొనసాగుతోంది.

హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహనరావు, మైదానం సిబ్బందిని అధికారులు విచారిస్తున్నారు. టికెట్ల విక్రయం, పాస్‌ల జారీ తదితర విషయాలను అధికారులు వారిని అడిగి తెలుసుకుంటున్నారు. కాగా, గతంలోనూ హెచ్‌సీఏలో అక్రమాలు జరుగుతున్నాయంటూ భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఫిర్యాదు మేరకు ఉప్పల్ స్టేడియంలో తనిఖీలు జరిగిన విషయం తెలిసిందే.

# సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాను ప్రకటించిన క్రికెట్ ఆస్ట్రేలియా.. స్టోయినిస్, టిమ్ డేవిడ్‌లకు షాక్!



**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ ఆస్ట్రేలియా 2025-26 మెన్స్ కాంట్రాక్ట్ జాబితాను ప్రకటించింది. మంగళవారం (ఏప్రిల్ 1) 23 మంది ఆటగాళ్లతో కూడిన జాబితాను విడుదల చేసింది. ఇటీవలే భారత్ పై బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో చోటు దక్కించుకున్న యువ ఆటగాడు సామ్ కాన్స్టాస్, ఆల్ రౌండర్ బ్యూ వెబ్‌స్టర్ తొలిసారి కాంట్రాక్ట్‌ను పొందారు. ఇటీవల అనుమానిత బౌలింగ్ యాక్షన్ ఆరోపణలు ఎదుర్కొన్న లెఫ్టర్మ్ స్పిన్నర్ మాథ్యూ కుహ్నెమాన్ కూడా శ్రీలంక గడ్డపై టెస్ట్ సిరీస్ విజయంలో అద్భుత ప్రదర్శన కారణంగా ఈ కాంట్రాక్ట్‌లో స్థానం సంపాదించాడు.

ఆస్ట్రేలియా తరపున సుదీర్ఘంగా ఆడుతున్న ఆల్ రౌండర్లు సీన్ అబాట్, ఆరోన్ హార్డీ.. యువ ఆఫ్ స్పిన్నర్ టాడ్ మర్ఫీ పేర్లు లేకపోవడం గమనార్హం. వీరితో పాటు బెన్ ద్వార్షుయిస్, స్పెన్సర్ జాన్సన్, జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్, తన్వీర్ సంఘ కూడా కాంట్రాక్ట్ జాబితాలో చోటు దక్కించుకోలేదు. వన్డేల నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన వెటరన్ ఆల్ రౌండర్ మార్కస్ స్టోయినిస్, టీ20 జట్టులో రెగ్యులర్ ప్లేయర్ టిమ్ డేవిడ్ కాంట్రాక్ట్ పొందలేదు. కాంట్రాక్ట్ లేని ఆటగాళ్లు రాబోయే 12 నెలల్లో అంతర్జాతీయ స్థాయిలో ఆడిన మ్యాచ్‌ల సంఖ్య ప్రమాణాలకు అనుగుణంగా ఉంటే జాబితాలో చోటు పొందవచ్చు.

**ఆస్ట్రేలియా క్రికెటర్ల సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితా:**

పాట్ కమ్మిన్స్,స్టీవెన్ స్మిత్,జోష్ హాజిల్‌వుడ్,మిచెల్ స్టార్క్,ట్రావిస్ హెడ్,గ్లెన్ మాక్స్వెల్,ఉస్మాన్ ఖవాజా,జోష్ ఇంగ్లిస్,మార్నస్ లాబుస్చాగ్నే,నాథన్ లియాన్,మిచెల్ మార్ష్,ఝె రిచర్డ్సన్,లాన్స్ మోరిస్,మాట్ షార్ట్,బ్యూ వెబ్‌స్టర్,స్కాట్ బోలాండ్,జేవియర్ బార్ట్‌లెట్, అలెక్స్ కారీ,నాథన్ ఎల్లిస్,కామెరాన్ గ్రీన్,సామ్ కాన్స్టాస్,మాథ్యూ కుహ్నెమాన్,ఆడమ్ జంపా

# మెగా ఆక్షన్ కోల్‌కతా విన్నింగ్ కాంబినేషన్‌ను చెడగొట్టింది: కేకేఆర్ పవర్ హిట్టర్





**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 లో డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోతుంది. ఆడిన మూడు మ్యాచ్ ల్లో ఒకటి గెలిచి రెండు మ్యాచ్ లో ఓడిపోయింది. ఓడిన రెండు మ్యాచ్ లు కూడా భారీ పరాజయాలే కావడం ఆ జట్టు ఆత్మవిశ్వాసాన్ని దెబ్బ తీస్తుంది. ముఖ్యంగా సోమవారం (మార్చి 31) ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్ లో ఘోరమైన ఓటమిని మూట గట్టుకుంది. 116 పరుగులకే కుప్పకూలింది. జట్టులో చివరి వరకు హిట్టర్లు ఉన్నప్పటికీ ఒక్కరు కూడా బాధ్యతగా ఆడలేదు. ప్రతి ఒక్కరూ చెత్త షాట్ ఆడుతూ వికెట్లను సమర్పించుకున్నారు. కోల్‌కతా ప్రదర్శనపై ఆ జట్టు ఆల్ రౌండర్ రమణ్‌దీప్ సింగ్ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. " జట్టు ఇన్నింగ్స్ ను ఆరంభించాలని ఉంది. జట్టు నన్ను ఏ స్థానంలో బ్యాటింగ్ చేయమన్నా దానికి సిద్ధం. మెగా వేలం ఖచ్చితంగా నిరాశపరిచేది. మీకు కాంబినేషన్ సెట్ అయ్యాక ప్రతి మూడు సంవత్సరాలకు మీరు జట్టును మార్చాలి. ఈ సందర్భాల్లో జట్టు త్వరగా విన్నింగ్ కాంబినేషన్ సెట్ చేయడం కష్టంతో కూడుకున్నది. ప్రస్తుతం మేము మా విన్నింగ్ కాంబినేషన్ సెట్ చేసుకొని విజయాన్ని సాధించే పనిలో ఉన్నాము. అని రమణ్ దీప్ మ్యాచ్ తర్వాత అన్నాడు. 2025 ఐపీఎల్ మెగా ఆక్షన్ కు ముందు రమణ్ దీప్ సింగ్ ను రూ. 4 కోట్ల రూపాయలకు ఆ జట్టు రిటైన్ చేసుకుంది. లోయర్ ఆర్డర్ లో ఇన్నింగ్స్ ఫినిష్ చేసే బాధ్యతను తీసుకున్నాడు. రెండు మ్యాచ్ ల్లో ఈ కేకేఆర్ ఆల్ రౌండర్ 28 పరుగులు చేశాడు. బెంగళూరుతో జరిగిన తొలి మ్యాచ్ లో 8 వ స్థానంలో.. ముంబై తో సోమవారం (మార్చి 31) జరిగిన మ్యాచ్ లో 9 వ స్థానంలో బ్యాటింగ్ కు వచ్చాడు. ఈ మ్యాచ్ లో 12 బంతుల్లోనే 22 పరుగులు చేసి చివరి వికెట్ రూపంలో వెనుదిరిగాడు.

ఈ మ్యాచ్ విషయానికి వస్తే అరంగేట్రం పేసర్ అశ్వనీ కుమార్ (4/24) అద్భుత బౌలింగ్‌తో విజృంభించడంతో ఐపీఎల్18లో ముంబై ఇండియన్స్ ఎట్టకేలకు బోణీ చేసింది. వాంఖడే స్టేడియంలో సోమవారం జరిగిన మ్యాచ్‌లో ముంబై 8 వికెట్ల తేడాతో కోల్‌కతా నైట్ రైడర్స్‌ను చిత్తుగా ఓడించింది. మొదట బ్యాటింగ్ చేసిన కోల్‌కతా నైట్ రైడర్స్ ని 16.2 ఓవర్లలో కేవలం 116 పరుగులకే అయింది. లక్ష్య ఛేదనలో ముంబై ఇండియన్స్ 12.5 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 121 పరుగులు చేసి గెలిచింది.

# బిగ్ బాష్ లీగులో కోహ్లీ.. విరాట్ ఫ్యాన్స్‌కు ఊహించని షాకిచ్చిన సిడ్నీ సిక్సర్స్

**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ గురించి సోషల్ మీడియాలో ఓ ఇంట్రెస్టింగ్ విషయం వైరల్ అవుతోంది. అదేంటంటే.. విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియా దేశవాళీ టీ20 లీగ్ బిగ్ బాష్ లీగ్ ఆడబోతున్నాడని. బిగ్ బాష్ లీగ్? ప్రముఖ ఫ్రాంఛైజ్ అయిన సిడ్నీ సిక్సర్ ఈ విషయాన్ని స్వయంగా సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. "వెల్ కమ్ టూ కింగ్ కోహ్లీ..! విరాట్ వచ్చే రెండు సీజన్లు సిడ్నీ సిక్సర్ తరుఫున ఆడబోతున్నాడు" అని ట్వీట్ చేసింది.

ఈ ఒక్క పోస్ట్ విరాట్ అభిమానులను గందరగోళానికి గురి చేసింది. ఎందుకంటే.. బీసీసీఐ నిబంధనల ప్రకారం భారత ఆటగాళ్లు రిటైర్ అయ్యే వరకు బీబీఎల్ వంటి విదేశీ లీగ్‌లలో ఆడటానికి అనుమతి లేదు. ప్రస్తుతం విరాట్ కోహ్లీ అంతర్జాతీయ టీ20 ఫార్మాట్?కు గుడ్ బై చెప్పి.. వన్డే, టెస్టులు ఆడుతున్నాడు. అలాంటప్పుడు కోహ్లీ బిగ్ బాష్ లీగులో ఎలా ఆడతాడు..? కోహ్లీ వన్డే, టెస్టులకు కూడా వీడ్కోలు పలకబోతున్నాడా..? అని సిడ్నీ సిక్సర్స్ ట్వీట్?తో అభిమానుల్లో సందేహాలు మొదలయ్యాయి. అసలు ఇదేంటని ఏం అర్థం కాకా కోహ్లీ ఫ్యాన్స్ బుర్రలు బద్దలు కొట్టుకుంటున్నారు. ఈ క్రమంలో చావు కబురు చల్లగా చెప్పినట్లు.. సిడ్నీ సిక్సర్స్ మరో ట్వీట్ చేసింది. అదేంటంటే.. విరాట్ కోహ్లీ బిగ్ బాష్ లీగ్ ఆడట్లేదని.. అభిమానులను ఏప్రిల్ ఫూల్ చేయడానికే అలా పోస్ట్ చేశామని చెప్పింది. ఇది చూసిన విరాట్ ఫ్యాన్స్ మొదట సిడ్నీ సిక్సర్?పై కోపం వ్యక్తం చేసినా.. చివరకు మాత్రం ఇది మాములు ఏప్రిల్ ఫూల్ కాదంటూ ఫన్నీగా కామెంట్లు చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం




కోహ్లీ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఐపీఎల్ ఆడుతూ బిజీగా ఉన్నాడు. తొలి మ్యాచ్?లో డిఫెండింగ్ చాంపియన్ కోల్?కతా నైట్ రైడర్స్?పై హాఫ్ సెంచరీ చేసిన కోహ్లీ.. చెన్నై సూపర్ కింగ్స్?పై 31 పరుగులు చేసి ఆకట్టుకుంటున్నాడు. ఐపీఎల్ తర్వాత జూన్ 20 నుంచి ఇంగ్లాండ్?తో 5 మ్యాచ్?ల టెస్ట్ సిరీస్?లో తలపడాల్సి ఉంది. 2024 టీ20 వరల్డ్ కప్ తర్వాత పొట్టి ఫార్మాట్?కు రిటైర్మెంట్ ప్రకటించిన కోహ్లీ.. వన్డేల్లో అద్భుతంగా రాణిస్తున్నాడు. అయితే టెస్టుల్లో మాత్రం కొంత ఫామ్ లేమి సమస్యతో తడబడుతున్నాడు.

# దేవకన్యలా.. మిత్రవిందగా.. బేబీ లుక్కు అదిరింది..!



షార్ట్ ఫిలిమ్స్ తో కెరీర్ మొదలు పెట్టి ఆ తర్వాత సినిమాల్లో సైడ్ రోల్స్ చేస్తూ బేబీతో హీరోయిన్ గా సూపర్ హిట్ అందుకున్న భామ వైష్ణవి చైతన్య. అమ్మడు హీరోయిన్ గా నటించిన ఫస్ట్ సినిమానే సూపర్ హిట్ అందుకుంది. ఐతే సెకండ్ మూవీగా చేసిన లవ్ మీ సినిమా మాత్రం ఫెయిల్ అయ్యింది. అయినా సరే అమ్మడు ఏమాత్రం జోష్ తగ్గకుండా సినిమాలు చేస్తుంది. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ తో జాక్ సినిమా చేస్తుంది వైష్ణవి చైతన్య. ఆ సినిమాలో సిద్ధు తో మంచి రొమాంటిక్ ఎంటర్టైనర్ గా సినిమా చేస్తున్నట్టుగా ఉంది. బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్షన్ లో వస్తున్న సినిమా కాబట్టి వైష్ణవి చైతన్య లక్కీగా ఫీల్ అవుతుంది. ఇక సినిమాలతో పాటు సోషల్ మీడియాలో తన ఫోటో షూట్స్ తో అలరిస్తుంది వైష్ణవి చైతన్య. రకరకాల ఫోటో షూట్స్ తో ఫ్యాన్స్ ని మెప్పిస్తుంది. లేటెస్ట్ గా అమ్మడు దేవకన్యగా మారి ఫోటో షూట్ చేసింది. పండగ వైబ్ ని మరింత పెంచేలా వైష్ణవి లుక్ ఉంది. ముఖ్యంగా ఒక మహారాణి లుక్ తో కనిపిస్తుంది వైష్ణవి చైతన్య. ఈ ఫోటోలు చూసిన చాలామంది మగధీరలో మిత్రవిందకు ఏమాత్రం తీసిపోదనేలా ఉందని కామెంట్స్ చేస్తున్నారు. నిజమే అమ్మడి ఫోటో షూట్ ప్లానింగ్స్ ఎవరు ఇస్తున్నారో కానీ యువరాణి గెటప్ లో వైష్ణవి నిజంగానే దేవకన్యలానే కనిపిస్తుంది. జాక్ సినిమా హిట్ పడితే అమ్మడి కెరీర్ కు కాస్త బూస్టింగ్ వస్తుంది. ఐతే సినిమాల ఫలితాలు ఎలా ఉన్నా సోషల్ మీడియా ఫోటో షూట్స్ తో హంగామా చేస్తుంది వైష్ణవి చైతన్య. సో అందుకే ఆమె ఫోటో షూట్స్ కి స్పెషల్ క్రేజ్ ఏర్పడుతుంది. అంతేకాదు తన టీం కూడా వైష్ణవిని సోషల్ మీడియాలో బాగా బూస్ట్ చేస్తుంది. తప్పకుండా వైష్ణవికి ఇదంతా కలిసి వచ్చేలా ఉందని చెప్పొచ్చు. జాక్ సినిమా రిజల్ట్ ఏదైనా సరే వైష్ణవి తన ఫోటో షూట్స్ తో ప్రత్యేకమైన క్రేజ్ తెచ్చుకోవాలని చూస్తుంది. అందుకే ఆమె ఇలా ఫోటోస్ షేర్ చేయగానే అలా వైరల్ అవుతున్నాయి. తెలుగు అమ్మాయికి ఇక్కడ మంచి అవకాశాలు వస్తే మరికొంతమంది సినిమాల్లోకి వచ్చే ఛాన్స్ ఉంటుంది. అందుకే వారిలో కాన్ఫిడెన్స్ నింపేందుకు వైష్ణవి తన కెరీర్ బిల్డ్ చేసుకుంటుంది.





ముక్తి మోహన్ లుక్ మిమ్మల్ని ఫ్యాషన్‌తో ప్రేమలో పడేలా చేస్తుంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com